ఆదివారం 19 అక్టోబర్ 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నేడు ఆస్ట్రేలియాకు మంత్రి లోకేష్

- 24 వరకు ఆ దేశంలో పర్యటన
- ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు హాజరు

4

## అప్పుడే.. అసలైన దీపావళి!

- ఈ సారీ ప్రయాణంలోనే
- పెట్టుబడుల వేటలో ఆస్ట్రేలియాకు
- సాధిస్తే ప్రజలకు అత్యుత్తమ పండుగ కానుక
- ఎక్స్‌లో మంత్రి లోకేష్




అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది కూడా తాను ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోనున్నట్లు విద్య, ఐటీశాఖల మంత్రి లోకేష్ తెలిపారు. అయితే.. తన పర్యటన వెనుక ఏపీ ప్రయోజనాలు, పెట్టుబడుల వేట ఉందన్నారు. దీనిని సాధించగలిగితే.. రాష్ట్ర ప్రజలకే కాకుండా తనకు కూడా అదే అసలైన దీపావళి పండుగ అవుతుందన్నారు. ఈ నెల 19 నుంచి 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఆస్ట్రేలియాలో పర్యటించనున్న మంత్రి లోకేష్ ఎక్స్‌లో ఆసక్తికర పోస్ట్ చేశారు. ఈ సందర్భనలో విశ్వవిద్యాలయాల అధిపతులు, అగ్రశేణి సంస్థల సీఈఓలు, నైపుణ్య అభివృద్ధి మంత్రులతో సమావేశమై, ఆంధ్రప్రదేశ్ యువతకు అవకాశాలను అన్వేషించడం నా ప్రధాన లక్ష్యం. అమెరికా టారిఫ్‌ల నేపథ్యంలో మన ఎగుమతిదారులకు కొత్త మార్కెట్ల అన్వేషణలో భాగంగా ఆస్ట్రేలియన్ సీ ఫుడ్ అసోసియేషన్ ప్రతినిధులతో కూడా సమావేశం అవుతున్నాను. అంతేకాక, ఆస్ట్రేలియాలోని ఉత్సాహభరితమైన తెలుగు సమాజంతో సమయం గడపడం నాకు ఎల్లప్పుడూ విశేషమైన బలాన్ని ఇస్తుంది. ఈ సంవత్సరం దీపావళి కూడా ప్రయాణంలోనే జరుపుకుంటున్నాను. ఇది భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నిర్వహిస్తున్న రోడ్‌షో తరహా పర్యటనలో భాగం. ఈ పర్యటన ఫలితంగా కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు ఏపీని తమ పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకుంటే అదే మన ప్రజలకు ఉత్తమ పండుగ కానుక అవుతుందని మంత్రి లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏడాది దీపావళి సమయంలో మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. అప్పట్లో గూగుల్ ప్రతినిధులతో లోకేష్ భేటీ అయ్యారు.



# ఉద్యోగులకు దీపావళి కానుక

- ఉద్యోగ సంఘాలతో చర్చల అనంతరం ఒక డీఏ ప్రకటన
- నవంబరు 1నుంచి అమలయ్యేలా చెల్లింపునకు ఆదేశాలు
- పోలీసులకూ రెండు విడతల్లో ఒక సరెండర్ లీవ్ చెల్లింపు
- హెల్త్‌కార్డుల పూర్తిస్థాయి అమలుకు 60 రోజుల్లోగా పరిష్కారం
- ఉద్యోగుల చెల్లింపులకు ఇది ఆరంభమే
- పీఆర్సీ విషయం నేను చూసుకుంటా
- రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే
- ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు భేటీ
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ముఖ్యమంత్రి



*దీపావళి పండుగవేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించా రు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు,మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడిం చారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పోలీసు లకు సరెండర్ లీవుల్లో ఒక ఇన్‌స్టాల్మెంట్ క్లియర్ చేస్తాం. రెండు విడతల్లో చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. ఒక సరెండర్ లీవ్ చెల్లింపు ల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తిస్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లోవున్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటాం' అని స్పష్టం చేశారు.*

2

## కల్తీ మద్యంలో ఎవరున్నా వదలం



- సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తాం
- పేర్ని నానికి మతి చెడి అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నాడు
- ఇండెంట్ ప్రకారమే మద్యం కేటాయిస్తారని తెలియదా
- డిజిటల్ పేమెంట్లు పూర్తిగా నిలిపేసిందెవరో ప్రజల్నే అడుగుదాం
- ములకలచెరువు, ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం కేసులో పారదర్శకంగా విచారణ
- తప్పు చేసినోళ్లు, తప్పుడు ప్రచారం చేసినోళ్లకూ బుద్ధి చెప్పి తీరుతాం
- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ

5

## మంత్రి కొండపల్లి విదేశీ పర్యటన విజయవంతం



- పెట్టుబడులపై స్విట్జర్లాండ్, జర్మనీల్లో సమావేశాలు
- రాష్ట్రంలోని పారిశ్రామిక అనుకూల విధానాలు వివరించిన మంత్రి
- ఏపీలో పెట్టుబడులకు జర్మనీ పెట్టుబడిదారుల ఆసక్తి
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై యూఎన్ఐడీఓతో చర్చలు

- వివరాలు 6 లో..

## స్వచ్ఛాంధ్ర సీఎం చంద్రబాబు లక్ష్యం

- జగన్ చెత్తపై పన్నేసి ప్రజలను వేధిస్తే, చెత్త నుంచి సంపద సృష్టిస్తున్న చంద్రబాబు
- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

7

## పచ్చదనం, పరిశుభ్రత అందరి బాధ్యత

- జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లబ్ధి
- విద్యారంగంలో సంస్కరణలకు మంత్రి లోకేష్ శ్రీకారం
- పాఠశాల విద్య బలోపేతానికి కృషి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



4

## ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా 106 పీజీ సీట్లు

- మంజూరు చేసిన ఎన్ఎంసీ
- పాత కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



- వివరాలు 8 లో..

# ఉద్యోగులకు దీపావళి కానుక

- ఉద్యోగ సంఘాలతో చర్చల అనంతరం ఒక డీఏ ప్రకటన
- నవంబరు 1నుంచి అమలయ్యేలా చెల్లింపునకు ఆదేశాలు
- పోలీసులకూ రెండు విడతల్లో ఒక సరెండర్ లీవ్ చెల్లింపు
- హెల్త్‌కార్డుల పూర్తిస్థాయి అమలుకు 60 రోజుల్లోగా పరిష్కారం
- ఉద్యోగుల చెల్లింపులకు ఇది ఆరంభమే
- పీఆర్సీ విషయం నేను చూసుకుంటా
- రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే
- ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు భేటీ
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్య రథం): దీపావళి పండుగవేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు,మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పోలీసులకు సరెండర్ లీవుల్లో ఒక ఇన్‌స్టాల్మెంట్ క్లియర్ చేస్తాం. రెండు విడతల్లో చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. ఒక సరెండర్ లీవ్ చెల్లింపుల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తిస్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లోవున్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటాం' అని స్పష్టం చేశారు.

### గత పాలనలో ఉద్యోగులూ బాధితులే

"గత వ్యవస్థలో రాష్ట్రంతో పాటు ఉద్యోగులూ బాధితులుగా మారారు. కనీసం ఉద్యోగులు తమ అభిప్రాయాలను కూడా చెప్పుకోలేని పరిస్థితిని గత పాలకులు కల్పించారు. ఉద్యోగుల బాధలు నాకు అర్థమయ్యాయి. విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని చెప్పాను. ప్రతీ నెలా 1నే ఉద్యోగులకు వేతనం చెల్లిస్తున్నాం, పెన్షన్ చెల్లింపులు చేస్తున్నాం. రూ.15,921 కోట్ల బకాయిలు ఉద్యోగులకు క్లియర్ చేశాం. గతంలో పెట్టిన బకాయిలను రూ.23,556 కోట్లను సిస్టంలో అప్‌లోడ్ చేశాం. రూ.9,371కోట్ల పాత స్కీమ్‌లకు యూసీలు ఇచ్చాం. సూపర్ సిక్స్‌లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నాం. ఉద్యోగులకు మరింత సంక్షేమం అందివ్వాలన్న మనసు కూటమి ప్రభుత్వానికి ఉంది. మా ప్రభుత్వం ఉద్యోగులతో కలిసి పని చేస్తుంది. వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం. పీఆర్సీ విషయం నాకు వదిలిపెట్టమని ఉద్యోగులకు చెప్పాను. ఉద్యోగ సంఘాల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలపై నిర్ణయం తీసుకుంటాం. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఉండాలనే ప్రభుత్వ ప్రయత్నం. ఇందులో ఉద్యోగులు కూడా భాగస్వాములే. గుంతలు పడిన రోడ్లు ఇతర రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుంతల మయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు పూడ్చి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాం. దీపావళికి ఉద్యోగులకు శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో భేటీ అయ్యాను. రాష్ట్రానికి ప్రధాన రథచక్రాలు ఉద్యోగులే. 16 నెలలుగా అందిస్తున్న సుపరిపాలన ద్వారా మాత్రమే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. ఆర్టీసీ సహా కొన్ని శాఖల ఉద్యోగులు అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయి. మళ్లీ రాష్ట్రం వెనుకబడకూడదనే ధ్యేయంతో పని చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

### రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే

"గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్రాభివృద్ధిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులందరికీ ఎక్కడా ఇబ్బంది కలుగ కూడదనే ప్రయత్నం చేస్తున్నాం. ఆర్థిక అంశాలపై ఎలాంటి దాపరికం లేదు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞం చేస్తున్నాం. ఉద్యోగులతో కలిసే రాష్ట్రాన్ని తదుపరి అభివృద్ధిస్థాయికి తీసుకెళ్లగలం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు సీఎంతో భేటీకి ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగ సంఘం సహా ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. అటు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

## జగన్ కుట్రలను తిప్పికొట్టాలి

- తప్పుడు ప్రచారాలపై స్పందించాల్సిన బాధ్యత అందరిదీ
- పార్టీ నేతలకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతోపాటు పార్టీ నేతలు సైతం సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.



మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తోన్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కాంలో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడంపట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు.

## అమీన్ పీర్ దర్గా ఉత్సవాలు.. సీఎంకు ఆహ్వానం

కడప (చైతన్య రథం): అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆహ్వానం అందింది. ఈమేరకు ముఖ్యమంత్రిని కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హరిపుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. వచ్చేనెల 5నుంచి 10వ తేదీ వరకూ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు.

హజ్రత్ కేఎస్ఎస్ హరిపుల్లా హుస్సేనీతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏవిధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సహకారం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులున్నారు.



చైతన్యరథం




# వినతులు స్వీకరించిన సీఎం

మంగళగిరి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి సమస్యలు విని.. వినతిపత్రాలు స్వీకరించారు. సావధానంగా వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి సాయం మంజూరు చేశారు. కార్యకర్తలతో ఫోటోలు దిగారు. అనంతరం పార్టీ నేతలతో కాసేపు సమావేశమయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్మాణం లోవున్న భవనాలను పరిశీలించారు. ఎన్టీఆర్ భవన్‌లో తీసుకొస్తున్న మార్పులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. శిక్షణ తరగతులు, లైబ్రరీ, వసతి అందు బాటులోకి తెచ్చేలా కేంద్ర కార్యాలయంలో కొత్త నిర్మాణాలు చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.















## సమష్టి కృషికి సరైన గౌరవం!

### అల్లూరి జిల్లాకు అవార్డుపై సీఎం చంద్రబాబు

ధర్తి ఆబా జనభాగీధారి అభియాన్‌లో అల్లూరి సీతారామ రాజు జిల్లాకు ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాగా అవార్డు లభించడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేసిన అవార్డు, పీఎం-జెజీయూఏ, పీఎం-జన్‌మన్ చొరవలను అమలు చేయడంలో జిల్లా యొక్క ఆదర్శప్రాయ కృషికి గుర్తింపు లభించినట్టయ్యింది. గిరిజన మరియు పీవీటీసీ వర్గాలకు అట్టడుగుస్థాయి వ్యక్తిగత హక్కులు, అర్హతలు, ఆర్థిక చేరిక, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, జీవనోపాధి మరియు పోషకాహారాన్ని ప్రోత్సహించడంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ముందుంది. ఇది "ఎవరినీ వదిలిపెట్టవద్దు" అనే స్ఫూర్తిని నిజంగా ప్రతిబింబిస్తుంది. ఈ విజయాన్ని సాధ్యం చేసిన అంకితభావం, సమష్టి కృషికి కారణమైన ప్రజలకు, జిల్లా యంత్రాంగానికి, భాగస్వాములందరికీ హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు.

# నేడు ఆస్ట్రేలియాకు మంత్రి లోకేష్

- 24 వరకు ఆ దేశంలో పర్యటన
- ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు హాజరు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించను న్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమిష నర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవల మంత్రి లోకేష్‌కు ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసిం చిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కావాలని మంత్రి లోకేష్ ను కోరింది. ఇందులో భాగంగా మంత్రి లోకేష్ ఈ నెల 19-24 మధ్య ఆస్ట్రేలియాలోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి అక్కడి అధు నాతన విద్యావిధానాలపై అధ్యయనం చేస్తారు. దీంతో పాటు నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్‌సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్ షోల్లో పాల్గొంటారు. ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం 19వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు డయాస్పోరా సమావేశం లో పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు రాండ్విక్‌లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యాన న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు ఆస్ట్రేలియా స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్‌తో కలిసి కూలీజు చీఫ్ ఖర్రీఅవీ క్యాంపస్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు న్యూసౌత్ వేల్స్ పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు.

### వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ సందర్శన

21వ తేదీన ఉదయం 8.30 గంటలకు పర్రమట్ట లో సీఫుడ్స్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా నిర్వహించే సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్ (CIAR) ఆహ్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. 11గంటలకు వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ (WSU)ని సందర్శించి



సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, వ్యవసాయ సాంకేతిక నిపుణు లతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు న్యూసౌత్ వేల్స్ ఇన్నోవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంఛివోంగ్, స్కిల్స్, టెరిటరీ ఎడ్యుకేషన్ మంత్రి స్టీవ్ వాన్‌తో సమావేశమవుతారు. 22వ తేదీన ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రిఫిత్ యూనివర్సిటీని సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బ్రిస్బేన్‌లో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొంటారు. 3 గంటలకు క్వీన్స్ ల్యాండ్ మంత్రి తో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ లో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మా ణంపై ఆర్కిటెక్ట్ లీడర్ షిప్ టీమ్‌తో భేటీ అవుతారు.

### ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్‌పై రౌండ్ టేబుల్ సమావేశం

23వ తేదీ ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్, ఎకనమిక్ గ్రోత్ అండ్ జాబ్స్ మంత్రి డానీ పియర్సన్ తో సమావేశమవుతారు. సాయంత్రం 4.30 గంటలకు యర్రా వ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన వైన్ ఇండస్ట్రీని సందర్శించి, అనంతరం ట్రెజరీ వైన్స్‌ఎస్టేట్ ప్రతినిధులతో సమావేశమవుతారు. 24వ తేదీన ఉదయం 9గంటలకు మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్‌పై రౌండ్ టేబుల్ సమా వేశంలో పాల్గొంటారు. 11.30 గంటలకు మెల్‌బోర్న్ గ్రాండ్ హయత్ హోటల్‌లో ఏఐబీసీ ఆధ్వర్యాన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్‌షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా క్రికెట్ గ్రౌండ్ ను సందర్శించి స్పోర్ట్స్ టెక్నాలజీ,మౌలిక సదుపాయా లను పరిశీలిస్తారు. 24వ తేదీ రాత్రి మెల్బోర్న్ నుంచి బయలుదేరి 25వ తేదీ రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

# పచ్చదనం, పరిశుభ్రత అందరి బాధ్యత

- జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లబ్ధి
- విద్యారంగంలో సంస్కరణలకు మంత్రి లోకేష్ శ్రీకారం
- పాఠశాల విద్య బలోపేతానికి కృషి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్




అద్దంకి (చైతన్యరథం): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. మేదరమెట్ల గ్రామ పంచాయతీలో దీనికి సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో భాగంగా మేదరమెట్ల సెంటర్లోని గాంధీ విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి స్మార్ట్ బజార్ వరకు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. ర్యాలీ అనంతరం అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మేదరమెట్ల గ్రామ పంచాయతీలో ఇంకుడు గుంతలను ప్రారంభించారు. మేదరమెట్ల నుంచి తమ్మవరం వరకు రూ. 1.44 కోట్లతో నిర్మించిన బీ.టీ రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమానికి పెద్ద పీట వేస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రజలు తమ కర్తవ్యంగా భావించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలలో మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర గా కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. మహిళలు ఇంట్లో పనికిరాని వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా పంచాయతీకి అప్పగిస్తే.. సిబ్బంది వాటిని వర్మీ కంపోస్టు ఎరువులుగా తయారు చేసి రైతులకు అందించడానికి చర్యలు తీసుకుంటారని మంత్రి వివరించారు. మేదరమెట్ల గ్రామ పంచాయతీలో అవసరం మేర పారిశుద్ధ్య కార్మికులను నియమించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మేదరమెట్ల గ్రామంలో రూ. 80 లక్షలతో సైడ్ డ్రైన్లను నిర్మించామని.. రెండవ దశలో మరో రూ. 2 కోట్లతో సీసీ రోడ్లను, సైడ్ కాలువలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సైడ్ కాలువలు నిర్మాణం కోసం రూ.25 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో 400 మంది విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు. జలజీవన్ మిషన్ క్రింద మూడు కోట్ల రూపాయలతో తాగునీరు అందించడానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మేదరమెట్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సైడ్ కాలువ నిర్మించడానికి అంచనాలు తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించామని త్వరలో నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

### ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్ల

బాపట్ల జిల్లాను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అద్దంకి మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ నిషేధించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మేదరమెట్ల గ్రామ పంచాయతీలో విద్యుత్ సమస్యను తొలగించడానికి 700 కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పర్యావరణ పరిరక్షణ దిశగా అటవీ శాఖ అధికారులు ప్రతి ఇంటికి ఒక మొక్కను పంపిణీ చేయాలని ఆదేశించారు. మొక్కలను పెంచే విధంగా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. మొక్కల పెంపకానికి అవసరమైన గ్రీన్ గార్డులను అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటామని గుర్తు చేశారు.

### సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

కొరిశపాడు మండలం మేదరమెట్ల, అద్దంకి టౌన్ బంగ్లా రోడ్ ప్రాంతాల్లో జరిగిన "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. అమలులోకి వచ్చిన కొత్త జీఎస్టీ స్లాబులపై వ్యాపారులకు, వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ, ప్రతి దుకాణం ముందు జీఎస్టీ వివరాలు బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జీఎస్టీ శాతాన్ని తగ్గించిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి రవి కుమార్ తెలిపారు.

### 356 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ

అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురకాయపాలెం పాఠశాల విద్యార్థులకు 356 సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా సైకిళ్ల పంపిణీ చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల సైకిళ్లు పంపిణీ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుదూర ప్రాంతాల్లో నివసించే విద్యార్థులు రవాణా సౌకర్యాల లేమితో చదువు మధ్యలో మానేయకూడదనే సంకల్పంతో, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచితంగా సైకిళ్లు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామీణ విద్య పురోభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చిన్నారులందరికీ విద్యావకాశాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణలకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యను బలోపేతం చేసే దిశగా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

చైతన్యరథం

# ఉద్యోగుల సమస్యలపై మంత్రుల బృందం సమావేశం

## - హాజరైన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు




అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ పెండింగ్ అంశాలపై ఏపీ సచివాలయం 5వ భవనంలో మంత్రుల బృందం(జీఓఎం)ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు సహా ఇతర అంశాలపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రుల బృందం సుదీర్ఘంగా చర్చించింది. ఈ సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి సానుకూలంగా, మానవతా దృక్పథంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమైనందున ఉద్యోగుల సమస్యలను తగిన రీతిలో పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై గురువారం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మూడు గంటలపాటు మంత్రుల బృందం, అధికారులుతో చర్చించారని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం తగిన కసరత్తు చేస్తోందని తెలిపారు. అందుకు సంబంధించి ఇప్పటికే జేఏసీ సమావేశం నిర్వహించగా మరలా మంత్రుల బృందం సమావేశం ద్వారా ఉద్యోగుల సమస్యలన్నిటినీ తెలుసుకున్నామన్నారు. ఈ సమావేశం తరువాత ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రుల బృందం, అధికారులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమీక్షించనున్నారని తెలిపారు.

ఈ సమావేశంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఆర్థిక శాఖ ముఖ్య కార్య దర్శి పియూష్ కుమార్, పీఆర్ అండ్ ఆర్డీ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్‌కుమార్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, సీడీఎంఏ జి.సంపత్ కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో గుర్తింపు పొందిందిన ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఏపీ ఎన్జీఓ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరి యు.మనోహర్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఎస్టీయూ సాయి శ్రీనివాస్, పిఆర్టియు ఎం.కృష్టయ్య, యుటిఎఫ్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎపి టిఎఫ్ జి.హృదయరాజు, ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కె.ఆర్ సూర్య నారాయణ, ఎపి ఉపాధ్యాయ సంఘం ఎస్.బాలాజి, ఎపి కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ టివి.ఫణిపేర్రాజు, ఎపి గవర్నమెంట్ వెహికల్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.శ్రీనివాసరావు, ఆల్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ క్లాస్ 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.మల్లేశ్వర రావు, ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిఎస్ఎన్ శాస్త్రి, ప్రసాద రావు, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యంలో ఎవరున్నా వదలం

- సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తాం
- పేర్ని నానికి మతి చెడి అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నాడు
- ఇండెంట్ ప్రకారమే మద్యం కేటాయిస్తారని తెలియదా
- డిజిటల్ పేమెంట్లు పూర్తిగా నిలిపేసిందెవరో ప్రజల్నే అడుగుదాం
- ములకలచెరువు, ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం కేసులో పారదర్శకంగా విచారణ
- తప్పు చేసినోళ్లు, తప్పుడు ప్రచారం చేసినోళ్లకూ బుద్ధి చెప్పి తీరుతాం
- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ




మచిలీపట్నం (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా ములకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో బయటపడ్డ కల్తీ మద్యం కుంభకోణంపై సిట్ ఏర్పాటు చేసి ప్రభుత్వం పారదర్శకంగా విచారణ జరిపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను గుంటూరులోని ల్యాబ్‌కు పంపించామని మంత్రి తెలిపారు. ల్యాబ్ రిపోర్టుల ప్రకారం.. మద్యం కల్తీ నిజమేనని, అయితే గతంలో ఉన్నట్లుగా ప్రమాదకరమైన రసాయనాలు ఏవీ నిర్ధారణ కాలేదన్నారు. నివేదికలు బయటకు రాకముందే.. వైసీపీ నేతలు, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

వైసీపీ నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన రావు స్పష్టం చేశాడు. మాజీ మంత్రి జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో మద్యం కల్తీ చేసినట్లు తెలిపాడు. అదే సమయంలో జనార్ధన్ రావు తన ఇంటికొచ్చినట్లు జోగి రమేష్ కూడా అంగీకరించాడు. కల్తీ మద్యం కేసులో వైసీపీ నేతల పాత్ర, ప్రభుత్వంపై చేసిన కుట్ర బయటపడుతుండడంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు కుట్రలు చేస్తున్నారు.

హెలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం రాష్ట్రంలో అమలు కావడం లేదని వైసీపీ నేత పేర్ని నాని చెప్పడం హాస్యాస్పదం. హెలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థ 2014-19 మధ్యనే తీసుకొచ్చాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019-24 మధ్య మొత్తం వ్యవస్థను నాశనం చేశారు. ఐదేళ్లపాటు కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. జగన్ రెడ్డి అరాచకం ఏ స్థాయికి చేరిందంటే.. తన కల్తీ మద్యం అమ్మకాల కోసం ఏకంగా టార్గెట్లు పెట్టి మరీ ప్రభుత్వ షాపులకు కల్తీ మద్యాన్ని తరలించారు. అలాంటి వారు కూటమిపై నిందలేయడం సిగ్గుచేటని మంత్రి రవీంద్ర మండిపడ్డారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు లేవనటం పిచ్చి మాటలు. వైసీపీ హయాంలో పూర్తిగా నగదు అమ్మకాలే జరిపారు. ప్రస్తుతం అన్ని దుకాణాల్లో డిజిటల్ పేమెంట్లు జరుగుతున్నాయనే విషయం అందరికీ తెలిసిందే. దీనిపై ప్రజలనే అడిగి తేల్చుకుందామని మంత్రి రవీంద్ర సవాల్ విసిరారు.

### పేర్ని పిచ్చి ప్రేలాపనలు

పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదు. రాష్ట్రంలో రూ.99 మద్యం బ్రాండ్లు ఆపేశామని చెప్పడానికి పేర్ని నానికి బుద్ధి ఉందా. రాష్ట్రంలో 20 శాతానికి పైగా అమ్మకాలు ఆ బ్రాండ్ల ద్వారానే జరుగుతున్నాయనే విషయం తెలుసుకోవాలి. మద్యం షాపు నిర్వాహకులు పెట్టిన ఇండెంట్ ప్రకారమే సరఫరా జరుగుతుంది తప్ప.. గత ప్రభుత్వంలో ఉన్నట్లుగా బలవంతంగా కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన రుద్దే పరిస్థితి ఉండదనే విషయం పేర్ని తెలుసుకోవాలి. వైసీపీ పాలనలో ఐదేళ్లు ఏపీలోని కల్తీ మద్యం తాగలేక పొరుగు రాష్ట్రాల నుండి మద్యాన్ని తీసుకొచ్చారు. ఫలితంగా రాష్ట్రంలో మద్యం ఆదాయం తగ్గిపోయింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం సరిహద్దు జిల్లాల్లో 40-60 శాతం అమ్మకాలు పెరిగాయి. సరిహద్దులనుంచి ఒక్క బాటిల్ కూడా ఏపీకి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇన్ని వాస్తవాలు కళ్ల ముందు కనిపిస్తున్నా.. పచ్చి అబద్దాలు చెప్పడానికి జగన్ రెడ్డి అండ్ కో సిగ్గుపడాలి. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రజల్ని భయంభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మంత్రి రవీంద్ర మండిపడ్డారు.

### కల్తీని ఉపేక్షించం

తప్పులు చేసి... ఆ తప్పిదాలను ఇతరుల నెత్తిన రుద్దాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో మద్యం కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోం. అందుకే ఏపీ సురక్షా యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ స్కాన్ చేస్తూ.. కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షిస్తున్నాం. కల్తీపై మాట్లాడే ఏ వైసీపీ నాయకుడైనా.. చెక్ చేసుకోవచ్చు. యాప్ ఓపెన్ చేసిన రోజు నుండి లక్షలాది మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. కానీ ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం. వైసీపీ పాలనలో మాదిరిగా కల్తీని ప్రోత్సహించబోం. మద్యం కల్తీ కేసులోని నేరస్తులందరిపైనా చర్యలుంటాయి. మద్యం కేసు వెనుక వైసీపీ నేతల భారీ కుట్ర క్రమంగా బయటపడుతోంది. కల్తీ మద్యం కేసులో ఉన్న పాత్రధారులు సూత్రదారులందరికీ బుద్ధి చెప్పి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.



మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శనివారం ప్రజలనుండి వినతులు స్వీకరించి, కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించారు. మరికొన్ని వినతులపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.



# మంత్రి కొండపల్లి విదేశీ పర్యటన విజయవంతం



- పెట్టుబడులపై స్విట్జర్లాండ్, జర్మనీల్లో సమావేశాలు
- రాష్ట్రంలోని పారిశ్రామిక అనుకూల విధానాలు వివరించిన మంత్రి
- ఏపీలో పెట్టుబడులకు జర్మనీ పెట్టుబడిదారుల ఆసక్తి
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై యూఎన్ఐడీఓతో చర్చలు

అమరావతి (చైతన్యరథం): పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి, సాంకేతికత ఆధారిత తయారీ, వ్యవస్థాపకతకు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా ప్రోత్సహించడానికి ఐదు రోజుల స్విట్జర్లాండ్, జర్మనీ పర్యటన విజయవంతంగా ముగించుకొన్న రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిరుగు పయనమయ్యారు. పర్యటనలో చివరి రోజు శనివారం ఫ్రాంక్ పర్ట్ లో ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఫ్రాంక్‌ఫర్ట్ వాణిజ్య, పరిశ్రమల ఛాంబర్ డైరెక్టర్, సీనియర్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఛాంబర్ ప్రతినిధి బృందంతో జరిపిన సమావేశంలో జర్మనీలో మారుతున్న పారిశ్రామిక దృశ్యం, భారతదేశంతో సహకారం కోసం ఉన్న అవకాశాల గురించి చర్చలు జరిగాయి. జర్మనీ ఎదుర్కొంటున్న జనాభా సంబంధిత సవాలు, విదేశాల నుండి, ముఖ్యంగా భారతదేశం నుండి, నైపుణ్యం కలిగిన కార్మికుల రాక పట్లా దేశ సుముఖతను ఛాంబర్ నాయకత్వం ప్రముఖంగా తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను గురించి వివరంగా తెలియజేశామని, రాష్ట్రం చేపడుతున్న చురుకైన విధానాలు, పటిష్టమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరించామని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. రాష్ట్ర విధానాలపై ఆసక్తి చూపిన ఛాంబర్, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడానికి ఆసక్తి వ్యక్తం చేసిందని తెలిపారు. జర్మన్, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికవేత్తల మధ్య వ్యాపార సహకారం, ఉమ్మడి వ్యాపారాలను సులభతరం చేయడానికి, విజయవాడలో జర్మనీకి చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్‌ను స్థాపించాలని కోరామని మంత్రి తెలియజేశారు.

## యూఎన్ఐడీఓతో సమావేశం

ఐక్యరాజ్యసమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (యూఎన్ఐడీఓ)తో మంత్రి శ్రీనివాస్ బృందం సమావేశమయింది. ఇండస్ట్రీ 4.0, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్ టెక్, సుస్థిర పారిశ్రామీకరణపై దృష్టి సారించి, ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడం గురించి యూఎన్ఐడీఓ సీనియర్ ప్రతినిధితో మంత్రి చర్చించారు. ఈ ప్రతిపాదిత కేంద్రం అధునాతన తయారీ పద్ధతులను ప్రోత్సహించడం, అత్యాధునిక సాంకేతికతలను స్వీకరించడంలో చిన్న మధ్యతరహా పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా చర్చలు సాగాయని మంత్రి కొండపల్లి తెలియజేశారు.

## అక్సెంచర్, ఇండో-జర్మన్ పారిశ్రామికవేత్తలతో..

ఫ్రాంక్‌ఫర్ట్‌లోని అక్సెంచర్ క్యాంపస్‌లో 30 మంది సీఈఓల బృందంతో మంత్రి శ్రీనివాస్ బృందం చర్చించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని బలమైన విధాన పర్యావరణ వ్యవస్థ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, పారిశ్రామిక ఆవిష్కరణల వంటి రంగాలలో పెరుగుతున్న అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు, పెట్టుబడుల అవకాశాల అన్వేషణకు సీఈఓలు బలమైన ఆసక్తిని చూపారని మంత్రి తెలిపారు.

ఫ్రాంక్‌ఫర్ట్‌లోని భారత కాన్సులేట్ జనరల్‌లో 20 మంది ఇండో-జర్మన్ పారిశ్రామికవేత్తలతో సమావేశం జరిగిందని, రాష్ట్ర పెట్టుబదులకు ఉన్న అనుకూల వాతావరణం గురించి వివరించామని మంత్రి తెలిపారు. నవంబర్ 14,15 తేదీలలో విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సు 2025లో పాల్గొనాలని, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రాంతాలలో ఉన్న అవకాశాలను అన్వేషించేందుకు ఆ దేశ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించామని మంత్రి తెలిపారు.

జర్మనీ వంటి పెద్ద పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలతో బలమైన ఆర్థిక సంబంధాలను ఏర్పర్చుకొనేందుకు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్ర నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ ఈ పర్యటన సాగిందని మంత్రి తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, ప్రభుత్వం చూపుతున్న చొరవతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు జర్మనీ పెట్టుబడిదారులు, పారిశ్రామిక వర్గాలు సుముఖత వ్యక్తం చేశాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

# పండుగ వాతావరణంలో ధాన్యం సేకరణ

- రైతులకు ఇబ్బందులు రావొద్దు
- అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం



విజయవాడ (చైతన్యరథం): రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని అధికారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హెూటల్ వివాంతలో శనివారం మంత్రి అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, సివిల్ సప్లయిస్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గన్నీ బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గన్నీ బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక ఎస్‌ఓపీ విడుదల చేస్తామని తెలిపారు. పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులను మంత్రి తెలిపారు.. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్‌సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలిన్‌లను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా వాటిని సిద్ధం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం "ఫార్మర్ ఫ్రెండ్లీ" విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.

రైతులు సులభంగా వాట్సాప్‌లో హాయ్ అనే మెసేజ్ పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వీసీ, ఎండీఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండీ మంజీర్ జిలాని, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్‌సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈఓ మాట్లాడారు.

కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ డీఎంలు, డీఎస్‌ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా పాకల బీచ్ అభివృద్ధి

- వైసీపీ హయాంలో పర్యాటక రంగం నిర్వీర్యం
- టూరిజం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి
- ప్రభుత్వ చర్యలతో పెరిగిన పెట్టుబడులు
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



సింగరాయకొండ (చైతన్యరథం): పర్యాటకులను మరింత ఆకర్షించేలా, ఆహ్లాదాన్ని కలిగించేలా పాకల బీచ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం మంత్రి డా. స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తో కలిసి ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్‌ను సందర్శించి, సంబంధిత అధికారులతో కలసి బీచ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. పాకల బీచ్ ను అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన పనులు, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ హయాంలో పర్యాటక రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ చర్యలతో పర్యాటక రంగంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి డా.స్వామి తెలిపారు.

చైతన్యరథం

# కూటమి ప్రభుత్వ లక్ష్యం..
# ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు

- పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- వేగం పుంజుకున్న జల్ జీవన్ మిషన్ పనులు
- తొలిసారిగా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం సిబ్బందికి శిక్షణా తరగతులు
- శాఖ అంతర్గత సామర్థ్యం పెంపు లక్ష్యంగా ప్రణాళికలు
- రూ. 7,910 కోట్ల జల్ జీవన్ పనులకు శ్రీకారం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.. ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత.. లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకువెళ్తోంది. జల్ జీవన్ పనులు వేగవంతానికి ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

## సిబ్బంది సామర్థ్యాల పెంపు

నీటి నాణ్యత.. శుద్ధి.. సరఫరాలకు ప్రాధాన్యత ఇస్తూ మునుపెన్నడూ లేని విధంగా క్షేత్ర స్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయిలోని ఉన్నత స్థాయి ఇంజినీర్ వరకు... గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బ తీస్తే... ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి, ప్రణాళిక జల్ జీవన్ మిషన్ కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణి కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభ్యర్థనలతో జల్ జీవన్ మిషన్ పథకం నిర్దేశిత గడువును కేంద్రం నాలుగేళ్లపాటు పొడిగించింది. ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల పనులను పథకం విస్తరణలో ప్రారంభించి, దానికి అనుగుణంగా పనులను చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి మంది దాహార్తి తీరుతుంది. రానున్న 30 ఏళ్ల కాలానికి, కోటీ 21 లక్షల 71 వేల మందికి రక్షిత మంచినీటి ఇవ్వాలన్న సంకల్పం నెరవేరుతుంది.

## ప్రకాశం జిల్లాలో అతి పెద్ద తాగునీటి ప్రాజెక్టు

జల్ జీవన్ మిషన్ పథకం కింద గత జులై 4వ తేదీ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగు నీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా 1,290 కోట్లతో మెగా ప్రాజెక్టుకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందిపడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు ఈ ప్రాజెక్టుతో తీరుతాయి. ప్రకాశం జిల్లా పరిధిలో ఇంత పెద్ద తాగునీటి ప్రాజెక్టు ప్రారంభించటం ఇదే ప్రథమం. దీంతో పాటు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో తాగు నీటి సరఫరా మెగా ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి పనిని పవన్ కళ్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు చకచకా ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఇంటికి సురక్షితమైన జలాలు చేరేలా గ్రామీణ నీటి సరఫరా విభాగాన్ని సంసిద్ధం చేస్తున్నారు. మొదటిసారిగా సిబ్బంది అంతర్గత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. నీటి భద్రత, సుస్థిర నిర్వహణ, నీటి నాణ్యత పెంపు, నియంత్రణ, వ్యర్థ జలాల పునర్వినియోగం, క్షేత్ర స్థాయి పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు.

ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఏఈ స్థాయి వరకు సుమారు 1,400 మందికి శిక్షణ పూర్తి చేశారు. గ్రామ స్థాయి సిబ్బందికి నవంబర్, డిసెంబర్ నెలల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటి సరఫరాకి అవసరం అయిన సాంకేతికత వినియోగంపై కూడా సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నారు. సిబ్బందిలో నైపుణ్యం పెంపొందించడంతో పాటు జవాబుదారీతనం పెంచే విధంగా అంతర్గత శిక్షణ తరగతులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిత జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు లోబడి... రోజుకి ప్రతి వ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగు నీరు అందించాలన్న సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జల్ జీవన్ మిషన్ పనులను ముందుకు తీసుకువెళ్తున్నారు.

# స్వచ్ఛాంధ్ర సీఎం చంద్రబాబు లక్ష్యం

- జగన్ చెత్తపై పన్నేసి ప్రజలను వేధిస్తే, చెత్త నుంచి సంపద సృష్టిస్తున్న చంద్రబాబు
- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- సింగరాయకొండలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



సింగరాయకొండ (చైతన్యరథం): పట్టణాలు, పల్లె సీమలను స్వచ్ఛంగా ఉంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపు ఇచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం, సింగరాయకొండలో నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డా. స్వామి పాల్గొన్నారు. పాకల రోడ్డు నుండి కందుకూరు రోడ్డు వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీ ని మంత్రి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, పట్టణాలు, పల్లె సీమలు స్వచ్ఛంగా ఉంచే లక్ష్యంతో ప్రతి నెల మూడవ శనివారం నెలకొక థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇంటిని, తమ వార్డును, తమ గ్రామాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 2015లో దేశ ప్రధాని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించారన్నారు. 2019 వరకు రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తూ చెత్త నుండి సంపద తయారీకి చర్యలు తీసుకున్నారన్నారు. పెద్ద నగరాల్లో చెత్త నుండి విద్యుత్ ను ఉత్పత్తి చేయడం, వాడిన నీటిని రీసైక్లింగ్ చేసి పరిశ్రమలకు వినియోగించడం వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాలను, పట్టణాలను స్వచ్ఛంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. గతంలో ఆరుబయట స్వచ్ఛమైన గాలితో నిద్రించే వారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఈ నెల స్వచ్ఛమైన గాలిని పెంపొందించడం అనే థీమ్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా..

సింగరాయకొండలోని ప్రధాన రోడ్డు నిర్మాణానికి 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. అలాగే చేపల మార్కెట్‌ను నవీకరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రైతు బజారు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. త్వరలో సింగరాయకొండలో అన్న క్యాంటీన్‌ను కూడా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటూ పేద ప్రజలకు అండగా ఉంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆహ్వానిస్తూ ఇటీవల కాలంలో సుమారు 10 లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు చేసుకున్నామన్నారు. జీఎస్టీ తగ్గించడం వలన నేడు నిత్యావసర సరుకులు సుమారు పది శాతం మేర తగ్గి ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన సుమారు 8 వేల కోట్ల రూపాయలు మేర రాష్ట్రానికి ఆర్థిక భారం పడుతున్నప్పటికీ, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగిందని మంత్రి అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రులను సన్మానించి వారితో కలసి మంత్రి, అధికారులు ఫొటోలు దిగారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, డీపీఓ వెంకటేశ్వర రావు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్చరీ వరల్డ్ కప్‌లో జ్యోతి సురేఖకు కాంస్యం

### క్రీడాశాఖ మంత్రి మండిపల్లి అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ఆర్చరీ వరల్డ్ కప్ ఫైనల్‌లో కాంస్య పతకం సాధించి చరిత్ర సృష్టించిన రాష్ట్రానికి చెందిన వెన్నం జ్యోతి సురేఖను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. భారత గౌరవాన్ని నిలబెట్టిన జ్యోతి సురేఖ ప్రతిభ రాష్ట్రానికి గర్వ కారణం అని ప్రశంసించారు. చైనాలోని నాన్జింగ్‌లో జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ ఫైనల్‌లో మహిళల కంపౌండ్ విభాగంలో సురేఖ కాంస్య పతకం సాధించి దేశానికి, రాష్ట్రానికి ఎనలేని ఖ్యాతి తెచ్చిందన్నారు. అమె ప్రతిభ దేశ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం అన్నారు. జ్యోతి సురేఖను తీర్చిదిద్దిన గురువులు, తల్లిదండ్రులకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె కృషి, క్రమశిక్షణ యువతకు ఆదర్శం కావాలన్నారు. జ్యోతి సురేఖ మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆమె విజయం భారత అర్చరీ చరిత్రలో స్వర్ణాధ్యాయంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభివర్ణించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా 106 పీజీ సీట్లు

- మంజూరు చేసిన ఎన్ఎంసీ
- పాత కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాలిటీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాలిట్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి.

### జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...!

గత ఏడాదిచివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమా చారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్‌లో 20, పీడియాట్రిక్స్-26, ఎనస్థీషియా-12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసీ మంజూరు చేసింది.

### 5 కొత్త కళాశాలలకు తొలిసారిగా..

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు తొలిసారిగా పీజీ సీట్లు వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసీ కేటాయించింది.

### పాత కళాశాలల్లో...

గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్స్‌లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు - 15, కడప - 7, కర్నూల్-4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి స్రత్యకుమార్ యాదవ్‌కు కేంద్ర ప్రభుత్వంతో ఉన్న పరిచయాలు కూడా రాష్ట్రానికి అధిక సంఖ్యలో సీట్లు వచ్చేందుకు దోహదపడ్డాయి

### తిరుపతి స్విమ్స్ కు 13 సీట్లు

తిరుపతి స్విమ్స్ పీజీ వైద్య విద్యలో మరో 13 సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

# దాచాలంటే దాగదులే..!

## - నకిలీ మద్యం నిందితుడు అద్దేపల్లితో జోగి ఫొటోలు బయటకు



అమరావతి (చైతన్యరథం): వైసీపీ నేత జోగి రమేష్ మరోసారి అడ్డంగా దొరికిపోయారు. నకిలీ మద్యం కేసులో ఏ-1 నిందితుడు అద్దేపల్లి జనార్ధన రావు, ఆయన సోదరుడు జగన్ మోహన్‌రావులతో కలిసి ఒక వేడుకల్లో పాల్గొన్న జోగి రమేష్ ఫొటోలు బయటకు వచ్చాయి. మొన్న జనార్ధనరావు వాంగ్మూలం, నిన్న వాట్సాప్ చాట్, నేడు ఫొటోలు.. ఇలా నకిలీ మద్యం కేసులో జనార్ధన రావు- జోగి రమేష్ మధ్య లింకులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. జోగి రమేష్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేసినట్టు ఇప్పటికే జనార్ధనరావు ఎక్సైజ్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే నకిలీ మద్యం చేసినట్టు తెలిపారు.

జనార్ధన రావు వీడియో బయటకు వచ్చిన తరువాత జోగి రమేష్ చేసిన హడావుడితో.. తేలుకుట్టిన దొంగలా ప్రవర్తిస్తున్నాడనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత వరుసగా సాక్ష్యాలు బయటకు వస్తున్నాయి. అద్దేపల్లి జనార్దన్ రావు ఎవరో తనకు తెలియని ఓ సారి..ఎప్పుడూ కలవలేదని మరోసారి జోగి బుకాయించారు. కానీ ఆయన చెప్పేవన్నీ అబద్దాలని ఫొటోలు, వీడియోల సాక్షిగా వెలుగులోకి వస్తున్నాయి. ఆయన వాట్సాప్‌లో .. అద్దేపల్లితో టచ్ లో ఉన్నారని వాట్సాప్ చాట్ వెలుగులోకి వచ్చింది. అది ఫేక్ అని ఆయన మూడు రోజుల తర్వాత పోలీస్ స్టేషన్‌లో కాకుండా.. పోలీస్ కమిషనర్ వద్దకు వెళ్లి వినతి పత్రం ఇచ్చారు. ఇప్పుడు తాజాగా అద్దేపల్లితోపాటు జగన్మోహన్ అనే మరో లిక్కర్ కేసు నిందితుడితో కలిసి ఓ వేడుకలో పాల్గొన్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. ఎంతో సన్నిహితుల్లా.. ఒకరి ఒళ్లో ఒకరు కూర్చున్నట్లుగా ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇవన్నీ శాంపిల్స్ అని.. అసలు వీడియోలు త్వరలో బయటకు వస్తాయని అంటున్నారు. ఈ కేసులో ఇప్పటికే నిందితుల్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. విచారణలో మరిన్ని వివరాలు బయటకు రానున్నాయి. కల్తీ మద్యం కుట్ర మొత్తం వెల్లడికానుంది.

# క్రీడాకారులకు అండగా ప్రభుత్వం

- దేశంలోనే అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీ ప్రకటించాం
- క్రీడాకారులకు చక్కటి ప్రోత్సాహకాలు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



పోలవరం (చైతన్యరథం): దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్రీడాకారుల కష్టాన్ని గుర్తించి, గౌరవించి వారికి అండగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ ఆథారిటీ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు ఉద్ఘాటించారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని చేగుండపల్లి గ్రామంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పుట్టిన రోజు సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రవినాయుడు పోలవరం నియోజకవర్గంలోని గిరిజన పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. పోలవరం నియోజకవర్గంలో క్రీడాకారులు చాలా బాగా రాణిస్తున్నారు. జగదీశ్వరి సహకారంతో వారు మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానన్నారు. 2014-19లో పోలవరం నియోజకవర్గంలో రూ.2 కోట్లతో క్రీడా వికాస కేంద్రాన్ని నాటి సీఎం చంద్రబాబు కేటాయించారు. దాదాపు 16 శాతం పనులు పూర్తయిన క్రమంలో రాష్ట్రంలో దురదృష్టవశాత్తు ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో.. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం క్రీడా వికాస కేంద్రాన్ని గాలికి వదిలేసింది. నేడు తిరిగి ఆ నిర్మాణాన్ని చేపడితే అంచనా వ్యయం దాదాపు రూ.80 లక్షలు అదనంగా పెరిగింది. పోలవరం నియోజకవర్గంలో ఒక ఇండోర్ స్టేడియంను కూటమి ప్రభుత్వం కచ్చితంగా నిర్మించి తీరుతుంది. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాస్, గోపాలపురం ఎమ్మెల్యే రాజు, డైరెక్టర్ జగదీశ్వరి.. పోలవరం అభివృద్ధి బాధ్యతను తీసుకోవాలి. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్.. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా.. పారిశ్రామికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని విధాలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారు. క్రీడాకారులైనా, పోలవరం నిర్వాసితులైనా ప్రతి కుటుంబానికి న్యాయం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని రవినాయుడు తెలిపారు.

### సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్

గతంలో యువగళం పాదయాత్ర సమయంలో యువనేత నారా లోకేష్ పోలవరం వచ్చినప్పుడు కనివిని రీతిలో స్వాగతం పలికారు. నాడు లోకేష్ దృష్టికి నిర్వాసితుల సమస్యలు తీసుకొస్తే.. నేడు ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నాం. యువగళం సందర్భంగా తమ కుటుంబంలో ఒక బిడ్డకు మాత్రమే అమ్మఒడి ఇస్తున్నారని ఒక తల్లి ఆవేదన వ్యక్తం చేస్తే.. కుటుంబంలో ఎంత మంది బిడ్డలు ఉన్నా, ప్రతి బిడ్డకు పథకం వర్తింపచేస్తామని నాడే హామీ ఇచ్చారు.. నేడు అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ.. ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం.. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్‌లు అందిస్తున్నాం.. అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ. 11 లక్షల కోట్ల అప్పులు పెట్టి వెళ్తే.. వడ్డీలు కట్టే పరిస్థితి లేకపోయినా ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేస్తున్నాం. పేదలని ఆదుకోవాలి.. అండగా ఉండాలి.. వారిని వెన్ను తట్టి ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం.. ఈలోపు ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తాం. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచనతో అనేక ఐటీ కంపెనీలను మంత్రి లోకేష్ తీసుకొస్తున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, అన్ని ప్రాంతాలకు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా చొరవ చూపిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీ గూగుల్.. విశాఖలో 15 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకోవడం మంత్రి లోకేష్ సాధించిన అపూర్వ విజయం.. ఇది ప్రతి తెలుగువాడు గర్వించదగ్గ విషయం. మన పక్క రాష్ట్రాలు పోటీ పడితే 13 నెలల ముందు నుంచే ఆ కంపెనీ వెంటపడి విశాఖకు తీసుకొచ్చిన ఘనత లోకేష్ ది. నేడు విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష నేతలు తమ హయాంలో ఒక్క పెట్టుబడి తెచ్చారా.. సిగ్గు శరం ఉంటే చెప్పాలి. రాష్ట్రంలో 2014 - 19 లో అనేక పరిశ్రమలు చంద్రబాబు తీసుకొస్తే వైసీపీ వాళ్లు తన్ని తరిమేశారు. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ సహకారంతో లోకేష్ కష్టపడి పెట్టుబడులు తీసుకొస్తుంటే వైసీపీ నేతలు కేవలం విమర్శలకే పరిమితమవుతున్నారని రవినాయుడు ధ్వజమెత్తారు.

### ఈ ప్రభుత్వం 15 ఏళ్లు కొనసాగాలి

తట్టెడు మట్టి ఎత్తిన పాపాన పోలేదు గాని.. వైసీపీ హయాంలో ఇరిగేషన్ మంత్రులుగా చేసిన ఇద్దరు నేతలు మాత్రం.. ప్రతి సంవత్సరం పోలవరం పూర్తయిపోతుంది అంటూనే ఐదేళ్లపాటుకాలం వెళ్లదీశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పెట్టుబడులు రావాలన్నా, ఉపాధి పెరగాలన్నా, రైతులకు న్యాయం చేయాలన్నా,యువతకు అవకాశాలు పెరగాలన్నా, రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్నా అది కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. 15 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తేనే రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు సాగుతుంది.. అందుకు ప్రజలు మద్దతు, సహకారం అవసరమని రవినాయుడు విజ్ఞప్తి చేశారు.

### క్రీడలకు ప్రాధాన్యత

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుంది. స్పోర్ట్స్ పాలసీ ప్రకటించి క్రీడాకారులకు ఉత్తమ ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తే రూ.7 కోట్లతో పాటు గ్రూప్ వన్ ఉద్యోగం అందిస్తున్నాం. రజత, కాంస్య పథకాలు సాధిస్తే రూ.5, రూ.3, కోట్లు అందించేందుకు శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం క్రీడాకారులకు ఇవ్వాల్సిన రాయితీలు ఇవ్వకుండా పక్కనపెట్టింది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 నెలల్లో రూ.16.89 కోట్లు విడుదల చేసి క్రీడాకారులకు ఆర్థికంగా సహకరించాం. గత ప్రభుత్వం క్రీడా క్రీడాకారులను ఇబ్బంది పెట్టిందనే ఆలోచనతో సీఎం చంద్రబాబు సూచన మేరకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాయితీలు విడుదల చేసాం.

రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలి. నేడు క్రీడాకారులకు డ్రెస్ కోడ్ పెట్టి టిఏ, డిఏలు ఇచ్చి ఎస్‌జిఎఫ్ గేమ్స్ నిర్వహిస్తున్నాం. 3 శాతం రిజర్వేషన్ ఇచ్చి పరీక్షలతో సంబంధం లేకుండా క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో లేని విధంగా దాదాపు 421 మంది క్రీడాకారులు డీఎస్సీలో ఎంపిక కాగా, 81 మందికి పీఏటీ ఉద్యోగాలు ఇవ్వగలిగాం.

నేడు ప్రభుత్వానికి తోడుగా, దాతలు కూడా ముందుకు వచ్చి క్రీడాకారులకు అండగా నిలిస్తే మట్టిలో మాణిక్యాలను బయటకు వెలికి తీయగలం. రాజకీయ నాయకులు, ఆర్థికంగా స్థితిమంతులు ముందుకు వచ్చి క్రీడాకారులను, క్రీడలను దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలా మనం ఇచ్చే సహకారంతో మన గ్రామం, మన నియోజకవర్గానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆయా క్రీడాకారులు పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తారని రవినాయుడు అన్నారు.

# వాయు కాలుష్యాన్ని అరికట్టాలి

**ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి చెట్లుగా పెంచాలి, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



పార్వతీపురం, (చైతన్యరథం): ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే గాలి కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం పార్వతిపురం పార్వతీపురం, మున్సిపాలిటీలో నిర్వహించారు. 18, 19 వార్డులకు చెందిన స్మశాన వాటికలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య విభాగం సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలలో మూడో శనివారం ఒక టీమ్ తో స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈరోజు ఈ స్వర్గధామంలో మట్టి వేయించడం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. గాలి కాలుష్యం జరిగితే అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని, ఈ కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ, పరిసరాల్లో నాలుగు, ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించి చెట్లుగా పెంచాలని అన్నారు. మనం చూస్తూనే ఉన్నాం.. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పెద్ద నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉందని, ఆయా ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలి కరువైందని అన్నారు. ఆ విధంగా మన పార్వతీపురం ప్రాంతం తయారవ్వకుండా ఉండాలంటే గాలి కాలుష్యాన్ని నియంత్రణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పారిశుధ్య విభాగం అధికారులు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



విజయనగరం పార్లమెంట్ సభ్యుడు అప్పలనాయుడు శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ ని సందర్శించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో రాజేంద్ర కుమార్, ఎంపీని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ట్రస్ట్ నుంచి దీపావళి కానుకను ఎంపీకి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి గోపి కూడా పాల్గొన్నారు.

# నంద్యాలలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు ఎన్‌ఎండీ ఫరూక్**





నంద్యాల, (చైతన్యరథం): 'స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం' అనే లక్ష్యంతో నంద్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నంద్యాల నందమూరి నగర్ 37వ వార్డులో విస్తృతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, 'క్లీన్ ఎయిర్ ఏపీ – గ్రీన్ ఏపీ' నినాదంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, వాయు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, పట్టణంలో పచ్చదనాన్ని పెంచడానికి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. 'స్వచ్ఛమైన గాలి ఆరోగ్యానికి వరం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా అందరూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించేలా చూడాలన్నారు. అనంతరం, మంత్రివర్యులు 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, 37వ వార్డు బూత్ ఇన్చార్జిలు నారాయణ, చందు, ఖలీల్, షబ్బీర్, క్లస్టర్ ఇంచార్జ్ గోవింద నాయుడు, కామిని మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాసు, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, డైరెక్టర్ మునియర్ ఖలీల్, షేక్ మున్న, నాగేశ్వరరావు, నంద్యాల జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు నందం బాబురావు, ఖాజా శంకర్, సౌభాగ్య,అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



విజయనగరం పట్టణంలో శ్రీమన్నార్ రాజగోపాల స్వామి ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ చైర్పర్సన్ పాలవలస యశస్వి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ




విశాఖపట్నంలో గూగుల్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారర్ మహారాజా కళాశాల వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు పాలాభిషేకం చేసిన నాయకులు

స్వచ్ఛాఆంధ్రా స్వర్ణాఆంధ్రా శుభ్రత పరిశుభ్రత మొక్కలు నాటే కార్యక్రమం సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో భాగంగా సింగాయకొండ పాకల రోడ్ నుండి కందుకూరు రోడ్ వరకు భారీ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి, సింగరాయకొండ పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు





# ఘనంగా ఎమ్మెల్యే నెహ్రూ పుట్టినరోజు పండుగ

## ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో సన్మానించిన అభిమానులు



జగ్గంపేట, (చైతన్యరథం): జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా తమ అనుచరులు, కూటమి శ్రేణులతో కలిసి హాజరై, నెహ్రూకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్య ప్రభ రాజా స్వయంగా నెహ్రూతో కలిసి కేక్ కట్ చేయించి, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. జ్యోతుల నెహ్రూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించి ప్రజలకు మరింత సేవలందించాలని, వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఈ వేడుకల్లో ఆమె తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నెహ్రూకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త జీఎస్టీ విధానంతో సామాన్యులకు మేలు

## కాకినాడ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు వెల్లడి



కాకినాడ, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట కలుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక 17,18,19 డివిజన్లలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూపర్, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్, సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను కొండబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, బొడ్డు శివాజీ, చొక్కా గిరి, చింతపల్లి తాతారావు, యండమూరి చంద్రరావు, వాసుపల్లి మల్లి, బ్రమస్వామి, విష్ణు, తదితరులు పాల్గున్నారు.

తాడేపల్లిగూడెంలో ఆంధ్రప్రదేశ్, జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సేవలు అందిస్తున్న పీఎంపీలు, ఆర్ఎంపీల సేవలు ప్రశంసనీయమైనవని ప్రజల ఆరోగ్య రక్షణలో వీరి పాత్ర ఎంతో ముఖ్యమైందని నాయకులు పేర్కొన్నారు.





పెద్దాడ, (చైతన్యరథం): పెద్దాడ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్స్, వైస్సార్సీపీ నాయకులు ఉడా రాము, గుణ్ణం శ్రీను, కసిరెడ్డి దొర,పోలేటి సురేష్, కడియాల సత్యనందం సహా 50 కుటుంబాలకు రూడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# గోపాలపురంలో అభివృద్ధి కార్యక్రమాల జోరు

## పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం, (చైతన్యరథం): గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దేవరపల్లి మండలం చిన్నాయగూడెం గ్రామంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమలు నిర్వహించారు. 4.2 కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసి 4 విద్యుత్ ఫీడర్లు ప్రారంభించారు. గవర్నమెంట్ హై స్కూల్లో నూతన తరగతి భవనం ప్రారంభించారు. 40 లక్షల రూపాయలు సిసి రోడ్ ను ప్రారంభించారు. సచివాలయం-2 భవనం ప్రారంభించారు. 86 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



# పుట్టపర్తిలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

పుట్టపర్తి, (చైతన్యరథం): "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నల్లమాడ మండలంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డు భవన ప్రాంగణంలో, నల్లమాడ మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరిబా బాలికల పాఠశాలల ఆవరణ, చౌటుకుంటపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు స్థానిక ప్రజలు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మానవ హారంగా ఏర్పడి పచ్చదనాన్ని పెంచడం పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.



# సౌర విద్యుత్‌తో అదనపు ఆదాయం

**చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడి**



పెనుకొండ, (చైతన్యరథం): సోలార్ విద్యుత్ తో పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి అవసరాలు తీర్చుకోవడమే కాకుండా ఆదాయం కూడా ఆర్జించ వచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆదివారం 70 మంది రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పెనుకొండ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆర్డీవో కార్యాలయంలో వరకూ సోలార్ విద్యుత్ వినియోగంపై దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఎస్పీడీసీఎల్) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రి సవిత పాల్గొన్నారు. సోలార్ విద్యుత్ తో పర్యావరణ పరిరక్షించుకుందాం...అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యమిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా సోలార్ విద్యుత్ వినియోగించాలని రెండు ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రతి ఇంటిపైనా సోలార్ ప్యానళ్లు బిగించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తమ ఇళ్లపై సోలార్ ప్యానళ్లను బిగించుకుని, ప్రజల్లో అవగాహన పెంచడానికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. సోలార్ విద్యుత్ వినియోగంతో ఎటువంటి విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉండదని, మిగులు విద్యుత్ ను విక్రయించడం ద్వారా వినియోగదారులు ఆదాయం ఆర్జించవొచ్చునని తెలిపారు. యూనిట్ సోలార్ విద్యుత్ ను ప్రభుత్వమే రూ.2.09 పైసలకు కొనుగోలు చేస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు భారం ప్రజలపై మోపిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారం తొలగించేలా సోలార్ విద్యుత్ ను తీసుకొచ్చిందన్నారు.

రూ.90 వేల విలువైన కిలో వాట్ సోలార్ ప్యానళ్లపై రూ.30 వేల సబ్సిడీ, రూ.1.20 లక్షల విలువైన రెండు కిలో వాట్ సోలార్ ప్యానళ్లపై రూ.60 వేల సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రూ. 2.20 లక్షల విలువైన మూడు కిలో వాట్ సోలార్ ప్యానళ్లపై రూ.70 వేల సబ్సిడీ అందజేయనుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానళ్లను ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి సవిత వెల్లడించారు. బీసీలకు రూ.20 వేలు అదనపు సబ్సిడీ అందజేస్తుందన్నారు. సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు ఎటువంటి ష్యూరిటీలు లేకుండా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయన్నారు. బ్యాంకు రుణాలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందన్నారు. రూపాయి ఖర్చులేకుండానే ఇళ్ల సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.



నియోజకవర్గ కార్యాలయంలో గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల బుక్ కీపర్లకు అమలు చేసిన కాలపరిమితి సర్క్యులర్లను కూటమి ప్రభుత్వం రద్దు చేయడంతో పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాలకు చెందిన మహిళ బుక్ కీపర్లు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాదను ఘనంగా సత్కరించారు.

# త్వరలోనే నిడదవోలులో నాణ్యమైన రోడ్ల నిర్మాణం

**నిడదవోలులో పర్యాటక, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు, (చైతన్యరథం): రూ.15 కోట్లతో త్వరలోనే నిడదవోలులో అద్భుతమైన రోడ్ల నిర్మాణం చేపట్టి వాహనదారులకు కష్టాల నుండి విముక్తి కలిగిస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.1.70 కోట్ల నాబార్డు నిధుల సాయంతో జాతీయ రహదారి 16 నుండి కొత్తపల్లి అగ్రహారం మీదుగా కాపవరం పోవు రహదారి నిర్మాణానికి మంత్రి కందుల దుర్గేష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలో రూ.8 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని అదే విధంగా మరో 7.34 కోట్ల నాబార్డు నిధుల సాయంతో కొత్త రోడ్ల నిర్మాణాలు చేపడుతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రోడ్లు బాగుంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని విశ్వసించి ప్రస్తుతం శంకుస్థాపన చేసిన రహదారితో పాటు రూ.1.50 కోట్లతో కానూరు నుండి నడిపల్లి కోట, రూ.1.45 కోట్లతో సింగవరం నుండి నందమూరు, తాళ్లపాలెం మీదుగా నిడదవోలు మండలం వరకు, రూ.2.69 కోట్లతో ఉండ్రాజవరం మండలంలోని పైడిపర్రు నుండి సత్యవాడకు వెళ్లే రహదారుల నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్ అండ్ బి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని కలిసి ప్రతిపాదనలు పెట్టానని ఈ మేరకు ఈ రోడ్లకు అనుమతులు మంజూరు కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. మూడు గ్రామాలను కలిపే ఈ రోడ్డును త్వరలోనే అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. తాను ప్రతిపాదనలు పెట్టిన 4 రహదారులకు ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయ్యాయని, పరిపాలన అనుమతులతో పాటు ఆర్థిక అనుమతులు లభించాయని, కాంట్రాక్టర్లను లిస్ట్ చేశామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ 4 రోడ్లను త్వరితగతిన ప్రారంభించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ నాబార్డు, రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు సమీకరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.నిడదవోలు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వానికి సైతం అనేక ప్రతిపాదనలు పెట్టానని మంత్రి దుర్గేష్ అన్నారు.నియోజకవర్గంలో నాడు ఎమ్మెల్యేగా ఉన్న బూరుగుపల్లి శేషారావు వేసిన రోడ్లే ఇప్పటికీ ఉన్నాయని, గడిచిన ఐదేళ్లలో ఎలాంటి రోడ్లను చేపట్టలేదని మంత్రి దుర్గేష్ అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వ హయాంలోనే రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిడదవోలు నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని, వాహనదారులకు రహదారులు నరకానికి మార్గాలుగా మారాయన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రోడ్లకు పరిష్కార మార్గం చూపిస్తున్నామన్నారు. పెరవలి నుండి నిడదవోలు వెళ్లే రహదారిపై గుంతల పూడ్చివేత కార్యక్రమం చేపట్టినప్పటికీ కొంత డ్యామేజ్ జరిగిందని, మళ్లీ ఈ రహదారిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ను ఆదేశించానన్నారు. దీపావళి పండుగ అనంతరం వర్షాలు ముగిసిన వెంటనే రోడ్డు మరమ్మతు ప్రక్రియను చేపడతామని వారు తెలిపినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు.వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. ఇదే రహదారిలో మధ్యలో కొంత దూరం బాగోలేకపోతే రూ. కోటితో సిమెంట్ రోడ్డు వేయిస్తున్నామన్నారు.గతేడాది కన్నా ధాన్యం దిగుబడి పెరిగిన నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో ఈ సీజన్ లో తొలుత 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేపడతామని, అవసరమైతే 5.29 లక్షల ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. ధాన్యం సేకరణ అంశంపై పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం కోరికమేరకు సీఎం చంద్రబాబునాయుడు డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ఈ ఏడాది నుండి సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయన్న మంత్రి దుర్గేష్ ఆయా పథకాల తీరును, ప్రజలకు ఒనగూరుతున్న లబ్ధిని వివరించారు. గత ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన విజన్ తో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.మంత్రి కందుల దుర్గేష్ కృషితో నిడదవోలు నియోజకవర్గంలో అనేక రోడ్లు అందమైనరహదారులుగా మారుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ భూపతి రాజు రవి వర్మ, సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ డిఈఈ పి. శ్రీనివాస్, జేఈ ఎంఎం ఆల్ ట్రీన్, కే. ప్రసాద్, ఎమ్మార్వో నిరంజన్, ఎంపీడిఓ కె.వి.ఆర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.





## పేద, మధ్యతరగతి ప్రజల
# ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత

### 111 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ 85.50 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం




నెల్లూరు, అక్టోబర్ 18: పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సభలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 111 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 85.50 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ: వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.

**మున్సిపల్ కార్మికులకు కిట్లు పంపిణీ**

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు రెండు జతల దుస్తులు, సామగ్రి గల కిట్లను మంత్రి ఆనం పంపిణీ చేశారు. 125 మంది మున్సిపల్ వర్కర్లకు ఆరు లక్షల విలువైన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్రంలో శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు ఆలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం జరిగింది. పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యుడు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని, పరిసరాలను శుభ్రంగా చేసుకోవడం అందరూ బాధ్యతని, అందరూ బాధ్యతగా స్వర్ణాంధ్ర సచ్చాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని కోరారు."స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" నినాదంతో జరుగుతున్న ఈ ఉద్యమం మన పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో ప్రతి ఒక్కరిని ప్రేరేపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు మరువలేనివి

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని శనివారం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ సమాజసేవలో పోలీసులు తమ వంతు పాత్ర పోషించడం సంతోషదాయమన్నారు. సుమారు వందమందికి పైగా రక్తదానం చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తం అవసరమైన రోగులకు ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా సేకరించిన రక్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వేణుగోపాల్, సిఐలు గంగాధర్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# నెల్లూరులో మొక్కలు నాటిన టీడీపీ నేతలు

### భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

నెల్లూరు, (చైతన్యరథం): ఏఈ వరలక్ష్మి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు 48 డివిజన్ షేక్ ఇంతియాజ్, 47 డివిజన్ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, కో క్లస్టర్ షేక్ జాఫర్ , ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్, ఉపాధ్యక్షులు మదనం బేటి మునిశేఖర్, ఇలియాస్ స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాత మునిసిపల్ కార్యాలయం (హెడ్ వాటర్ వర్క్స్) వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "ప్రతి మనిషి ఒక చెట్టు నాటితే భవిష్యత్తు తరాలకు శుభ్రమైన గాలి అందుతుంది" అనే స్ఫూర్తిదాయక సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇంచార్జ్ అల్లూరు కోకిల, అలేఖ్య, సుహాసిని , అభిసారిక, షేక్ రబియా షేక్ మహాభాష, కంచి కృష్ణ, సునీల్ సింగ్ గౌడ్, కంచి కిరణ్, నౌషాద్, ఫయాజ్ భాయ్, 47 అడ్మిన్ మహమ్మద్ షేక్ ,సింధు మేడమ్, పి శ్రీనివాసులు, కె రవితేజ సార్, ఎం వి నారాయణ సార్, పి విజిత మేడమ్, వి. లక్ష్మి భవాని, వీ.గౌరీశంకర్, డి.కృష్ణం రాజు, పి.సాయి స్వాతి, కె.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో దేశంలోనే ఉత్తమంగా శ్రీకాకుళం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



శ్రీకాకుళం, (చైతన్యరథం): కార్పోరేషన్ పరిధి అసరవల్లి నుండి ఖాజీపేట రహదారి లో స్వచ్ భారత్, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్డును ఆనుకుని మొక్కను నాటారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం మూడవ శనివారం స్వచ్ఛంధ్ర కార్యక్రమం పంచాయితీ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ జరుగుతూ లక్ష్యాల సాధన దిశగా సాగుతోందని స్పష్టం చేశారు. స్వచ్ఛత మన నిజ జీవితంలో భాగం కావాలని.. మన ప్రతీ ఆలోచనలో కూడా స్వచ్ఛత ఉండాలని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. వాయు కాలుష్య నివారణ థీమ్ తో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరుగుతోందని, పట్టణీకరణ పెరిగిన నేపథ్యంలో వాయు కాలుష్యం కూడా పెరుగుతూ ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఢిల్లీ ఈ తరహా వాయు కాలుష్య ఇబ్బందితో బాధపడుతూ ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ సమస్యపై మేల్కొని కాలినడక, సైకిల్ వాడకంపై దృష్టి సారించాలని కోరారు. డస్ట్ పొల్యూషన్ కూడా వాయు కాలుష్యానికి మరో కారణం అని.. నిర్మాణాలు చేపట్టే సమయంలో చుట్టూ పరదాలతో కప్పి ధూళిని నియంత్రించాలని కోరారు. తల్లి పేరు పై ఓ చెట్టు నాటాలి అనే బృహత్తర కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారనీ.. మన కుటుంబాలలో జరిగే శుభకార్యాలలో సైతం పర్యావరణ హితమైన కార్యక్రమాలు చెయ్యడం అలవాటు చేసుకోవాలని కోరారు. గత సీజన్లో శ్రీకాకుళం లో ఇరవై ఐదు లక్షలలో పైగా మొక్కలను నాటడం జరిగిందని.. ఇవి సమీప భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇస్తాయని స్పష్టం చేశారు. ఈరోజు అరసవల్లి పరిసరాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ద్వారా.. ఇటు పర్యావరణం బాగు అవ్వడంతో పాటు.. మైదానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు.. దేశంలోనే టాప్ 10లో శ్రీకాకుళం నిలవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్దామని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో సైక్లింగ్ ట్రాక్ లు అందుబాటులోకి తీసుకువచ్చి ఇటు పర్యావరణానికి, అటు ఆరోగ్యానికి మేలు కలిగేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సండే ను అందరూ సైకిల్ డే గా మార్చుకోవాలని కోరారు. గూగుల్ విశాఖకు రావడం చరిత్రాత్మకం అన్న రామ్మోహన్ నాయుడు.. ఈ విషయంలో కొందరు విమర్శలు చేస్తుండటం బాధాకరం అని అన్నారు. ఇండస్ట్రియల్ హబ్ గా మారడం ద్వారా పవర్ ఇండస్ట్రీ, ఫుడ్ ఇండస్ట్రీ, టూరిజం ఇండస్ట్రీ లు కూడా ఏర్పాటు అవుతాయని.. తద్వారా 1.88 వేల మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. అన్ని జిల్లాలకు సమాంతరంగా ఐటి విప్లవం విస్తరిస్తోందని, నా వరకు కూడా జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పలాస విమానాశ్రయ ఏర్పాటు కోసం అందరితో కలసి ముందుకు వెళ్తున్నామని.. అందరికీ న్యాయం చేసే అడుగు ముందు వేస్తామని స్పష్టం చేశారు.



తాడేపల్లిగూడెంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ తదితరులు



# ఘనంగా వాల్మీకి మహర్షి జ్యోతుల మహోత్సవం

## పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే సునీత, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ, పొలాల్లో పంటల పరిశీలన



రాప్తాడు, (చైతన్యరథం): రామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగిరి మండలం పర్యటనలో భాగంగా ఆమె ముందుగా పోలేపల్లి గ్రామానికి వెళ్లారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తోన్న ఆహారం, సదుపాయాల గురించి ఆరా తీశారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు ఉండకూడదన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన వాల్మీకి మహర్షి జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి జ్యోతుల ప్రదర్శనలో పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి కేవలం ఒక కులానికి చెందిన వారు కాదని.. ఆయన సమాజానికి ఒక దిక్సూచి లాంటి వారన్నారు. వాల్మీకి బోయలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఆ తర్వాత పోలేపల్లి గ్రామానికి చెందిన పోతుల కిష్టప్ప అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం పోలేపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాలను, హంద్రీనీవా జలాలతో నిండిన పోలేపల్లి సాగునీటి చెరువును పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో ఏ పంటలు సాగు చేస్తున్నారు.... వాటి పరిస్థితి ఏంటి అన్నది ఆరా తీశారు. హంద్రీ – నీవా కాలువ ద్వారా వీలున్న అన్ని చెరువులకు నీరు అందిస్తున్నామని.. అయితే నీటిని మాత్రం ఎవరూ వృథా చేయవద్దన్నారు. రామగిరి మండలంలో మరిన్ని చెరువులకు రానున్న రోజుల్లో హంద్రీనీవా నీటిని అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.



## వైకుంఠద్వార దర్శనం రెండు రోజులే ఉండాలి

తిరుమల, (చైతన్యరథం): శాస్త్రం ప్రకారం ఏకాదశి, ద్వాదశిన 2 రోజులు మాత్రమే వైకుంఠ ద్వారాలు తెరచి ఉంచాలని సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. శాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించవద్దని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కోరారు. ఈ మేరకు ఆయన్ను కలిసి.. వైకుంఠ ద్వార దర్శనంపై వినతిపత్రం అందజేశారు. వైకుంఠ ద్వారాలు 10 రోజులు తెరవడం గత వైకాపా ప్రభుత్వం ప్రారంభించిందని, కాసుల కోసమే గతంలో పది రోజులు వైకుంఠ ద్వారాలు తెరిచారని ఈవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ విధానానికి ముగింపు పలికి, వైకుంఠ ఏకాదశి రోజున సామాన్యులకు పెద్దపీట వేయాలని సింఘాల్‌ను కోరారు.



# విద్యార్థులతో కలిసి.. భోజనం చేసి....

## పాల్గొన్న ఎమ్మెల్యే సింధూర, కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు

పుట్టపర్తి, (చైతన్యరథం): నల్లమాడ మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్, 9వతరగతి , ఇంటర్ విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అక్కడే విద్యార్థులతో కలిసి కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భోజనం చేశారు.








కల్లూరు అర్బన్ నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ పార్క్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

# ప్రజల ఆరోగ్యానికే సీఎం చంద్రబాబు ప్రాధాన్యత

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్



ధర్మవరం, (చైతన్యరథం): ప్రజల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం భరోసాగా ఉందని... కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 25 మంది లబ్ధిదారులకు 22 లక్షల 41 వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు పోతుకుంట బీసీ కాలనీకి చెందిన గుజ్జల ఆది నరసింహులు అనే టిడిపి కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. నరసింహులుకు టిడిపి సభ్యత్వ నమోదు ఉండటంతో పార్టీ తరఫునుంచి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందింది. ఈ నేపథ్యంలో నరసింహులు సతీమణి లక్ష్మి ఇతర కుటుంబ సభ్యులు టిడిపి కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను కలిశారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. గతంలో కేవలం 100 రూపాయలతో రెండు లక్షల రూపాయలు వరకు బీమా సౌకర్యం ఉండేదని.. కానీ ఇప్పుడు దానిని ఐదు లక్షల రూపాయలకు పెంచారన్నారు. కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు ఇది పెద్ద అండగా నిలుస్తోందన్నారు. కార్యకర్తల గురించి ఇంత గొప్పగా ఆలోచించింది నారా లోకేష్ తప్ప మరే నాయకుడు లేరన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగా ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తున్నారన్నారు. అనుకోని పరిస్థితుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు శ్రీరామ్ తెలిపారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించి చాలా మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నట్లు చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.





## ఆమె వచ్చి అడిగితే డబ్బులిస్తాం

### బయోకాన్ ఫౌండర్‌పై డీకే వ్యంగ్యాస్త్రం

బెంగళూరు రోడ్ల పరిస్థితిపై ఇటీవల తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ విషయంపై బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. మజుందార్ షా రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చంటూ డీకే పేర్కొన్నారు. ఆమె వచ్చి అడిగితే ఆ గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించింద న్నారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్కుకు వచ్చిన ఓ విదేశీ విజిటర్, నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని ఆమె ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్త వైరల్ అయ్యింది. దీనిపై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. బెంగళూరులో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. మౌలిక సదుపాయాలకు అవసరమైనవన్నీ చేస్తున్నామన్నారు. ఈ విషయంపై బ్లాక్బక్' అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఓ పోస్టు పెట్టారు.

## ఆరెస్సెస్ కవాతులో పాల్గొన్న కన్నడ ఉద్యోగి సస్పెన్షన్



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆరెస్సెస్) కార్యకలాపాలను నిషేధించాలంటూ మంత్రి ప్రియాంక్ ఖర్గే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాసిన లేఖ కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నందుకు ఓ ప్రభుత్వ ఉద్యోగిపై కర్ణాటక ప్రభుత్వం వేటు వేసింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్వార్ తాలూకా పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ అక్టోబర్ 12న లింగసుగూర్లో జరిగిన ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన ఆరెస్సెస్ యూనిఫాం ధరించి కర్ర పట్టుకొని రూట్ ఊరేగింపులో కవాతు చేస్తున్న దృశ్యాలు ఉన్నతాధికారుల దృష్టిలో పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రవీణ్ కుమార్ ఆరెస్సెస్ కార్యకలాపాల్లో పాల్గొనడంతో అతడిపై సస్పెన్షన్ వేటు విధించినట్లు పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ అరుంధతి చంద్రశేఖర్ పేర్కొన్నారు. దీనిపై శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశించారు. ప్రవీణ్ కుమార్ లింగసుగూర్ ఎమ్మెల్యే మనప్ప వజ్జల్ వద్ద వ్యక్తిగత సహాయకుడిగా కూడా పని చేస్తున్నాడు. కర్ణాటక ప్రభుత్వ మైదానాలు, ఉద్యానవనాలు, పాఠశాలల ఆవరణలు, క్రీడా మందిరాల్లో ఆరెస్సెస్ శాఖలు.. బైఠక్, సాంఘిక్ పేరిట కార్యక్రమాల నిర్వహణపై నిషేధంవిధించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను మంత్రి కోరారు. ప్రజల ఆలోచనల్లో విషబీజాలను నాటే శక్తులను నియంత్రించకపోతే లౌకిక వాదంతో పాటు రాజ్యాంగానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ ప్రాంగణాల్లో ఇలాంటి సంస్థలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదని ఆదేశించింది. కాగా, కర్ణాటక ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగిపై సస్పెన్షన్ విధించడంపై భాజపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇక బిహార్‌ను ఏఐ హబ్‌గా మారుస్తాం

## ఆటవికరాజ్యాన్ని తరిమేశాం : అమిత్ షా



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజా సమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు, ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు.

"ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి బిహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు. "గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని నమ్మొద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# దేశ ప్రజలకు ప్రధాని దీపావళి కానుక

## జీఎస్టీ సంస్కరణలపై కేంద్రమంత్రుల వ్యాఖ్యలు




ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈవ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అశ్వినీ వైష్ణవ్ మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చినదీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశ ప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని.. వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

## గెలుస్తాం.. అప్పుడే దీపావళి చేస్తాం



- గందరగోళ కూటమి ఓటమి ఖాయం
- ఎల్జేపీ అధినేత చిరాగ్ పాశ్వాన్

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ తరుణంలో లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము నవంబర్ 14న దీపావళి చేసుకుంటామని మీడియాతో వ్యాఖ్యానించారు.

"ఎన్డీయేలో సీట్ల ఎంపిక, అభ్యర్థుల ఖరారు విషయంలో ఎన్ని ఊహాగానాలు వచ్చినా.. అన్నీ సజావుగా జరుగుతాయని నేను పదేపదే చెప్తున్నాను. మహాగడ్‌బంధన్ ఒక గందరగోళ కూటమి. చరిత్రాత్మక విజయం దిశగా ఎన్డీయే ముందుకువెళుతోందని నేను ధీమాగా చెప్తున్నాను. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ నేతృత్వంలో మేం ఎన్నికల్లో పోటీపడుతున్నాం. నాకు కూటమిలోని ఏ ఒక్క పార్టీతో ఒక్క శాతం వివాదం కూడా లేదు. నవంబర్ 14న మేం దీపావళి చేసుకుంటాం అని పాశ్వాన్ విజయంపై ధీమా వ్యక్తంచేశారు. బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షాలైన భాజపా, జేడీ(యూ) చెరో 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి.

243 స్థానాలు ఉన్న అసెంబ్లీలో లోక్ జనశక్తి (రాంవిలాస్) 29 చోట్ల, హిందుస్థాన్ హవాం మోర్చా (హెచ్ఏఎం) ఆరుచోట్ల, రాష్ట్రీయ లోక్‌మోర్చా(ఆర్ఎల్ఎం) ఆరుచోట్ల బరిలో దిగేలా సీట్ల సర్దుబాటు కుదిరిందని జేడీయూ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ (భాజపా), కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ (ఎల్జేపీ-ఆర్) తమతమ 'ఎక్స్' ఖాతాల్లో ప్రకటించిన సంగతి తెలిసిందే.

## పాక్‌పై బ్రహ్మోస్ డేగకన్ను

### కదిలితే ఖతమే: రక్షణమంత్రి రాజ్‌నాథ్ హెచ్చరిక

పాక్లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్లోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని దాయాదిని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.



ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్నవూలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతోపాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. "రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లఖ్నవూకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుంది" అని వెల్లడించారు.

# ట్రంప్‌తో పుతిన్ భేటీ

- ఇంకా ఖరారు కాని తేదీలు
- హంగరీలో పుతిన్ అరెస్టవుతారా?



అమెరికా రాష్ట్రం అలాస్కాలో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంలో పుతిన్‌తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించి ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ మీటింగ్ వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన వారెంట్‌కింద పుతిన్‌ను అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి. ఐసీసీకి ప్రత్యేకంగా పోలీసు దళమంటూ ఏదీ లేకపోవడంతో సొంతంగా అరెస్టులు చేయలేదు. అరెస్టు వారెంట్‌ను అమలు చేయడానికి సభ్య దేశాలపై ఆధారపడుతుంది. దీని ప్రకారం.. రష్యా అధ్యక్షుడి విమానం తమ గగనతలంలోకి ప్రవేశించగానే హంగరీ, దాని పొరుగుదేశాలు సెర్బియా, రొమేనియా ఆయనను అరెస్టు చేసేందుకు వీలుంటుంది. దీనికి సంబంధించి జర్మనీ నుంచి హంగరీకి రిక్వెస్ట్ కూడా వచ్చింది. ఐసీసీలో హంగరీ సభ్యదేశమే అయినప్పటికీ.. ఆ సభ్యత్వాన్ని వదులుకోవాలని ప్రధాని విక్టర్ ఒర్బన్ నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్లోనే దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. అయినాసరే, అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఒర్బన్ చిరకాల మిత్రుడు. అదే సమయంలో రష్యాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ రక్షణకు హంగరీ హామీ ఇస్తోంది. ఈ సందర్భంగా తమ దేశంలో ఏప్రిల్లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పర్యటించడాన్ని గుర్తుచేస్తున్నారు. ఆయనపై కూడా ఐసీసీ అరెస్ట్ వారెంట్ జారీ అయిఉంది. అయితే ఆ వారెంట్‌ను హంగరీ పట్టించుకోకపోవడం గమనార్హం. 15 ఏళ్లుగా అధికారాన్ని చెలాయిస్తోన్న ఒర్బన్‌పై సొంత ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ సమయంలో ట్రంప్-పుతిన్ భేటీని కీలకంగా తీసుకున్నారు. వారు భేటీ కావడానికి ఐరోపాలో బుడాపెస్ట్ కంటే మంచిప్రదేశం లేదని ప్రచారం చేసుకుంటున్నారు. ఇక, పుతిన్ పర్యటన ఐరోపా దేశాలకు వెనక నుయ్యి ముందు గొయ్యిలాంటి పరిస్థితిని తీసుకువచ్చింది. ఉక్రెయిన్‌కు మద్దతిస్తోన్న ఆ దేశాలు.. రష్యాను ఏకాకిని చేయాలని ఆంక్షల రూపంలో ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నాయి.

ఆ కారణంగా రష్యా విమానాలు వాటి గగనతలంలో ఎగరడంపై.. వాటి భూభాగంలో ల్యాండ్ కావడంపై నిషేధం ఉంది. ఆ దేశాల్లో హంగరీ కూడా భాగం. అయితే పుతిన్ పర్యటన వేళ తాము విధించిన ఆంక్షలను కొనసాగించాలనుకుంటే. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు ఆటంకం ఏర్పడుతుంది. పుతిన్ అరెస్టు కోసం పట్టుపట్టకుండా ఆయన విమానం బుడాపెస్ట్ (హంగరీ రాజధాని) చేరుకొని సమావేశం జరిగేలా మినహాయింపులు ఇవ్వక తప్పని పరిస్థితి. కాగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీసీ) 2023లో అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై అరెస్ట్ వారెంట్ జారీ చేసినట్టు తెలిపింది.

# మళ్లీ.. రోడ్డెక్కిన అమెరికన్లు

**'నో కింగ్స్' నిరసనలతో గందరగోళం - అవినీతి క్రూరత్వానికి వ్యతిరేకంగా పోరాటం**




రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత దూకుడుగా వ్యవహరిస్తున్న డొనాల్డ్ ట్రంప్.. సంస్కరణల పేరుతో ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వందలాది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లతో విరుచుకుపడుతున్నారు. ఆయన పాలనాతీరు, విధానాలపై అనేక దేశాలతోపాటు స్థానికంగానూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ట్రంప్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ గతంలో నిరసనలు చేపట్టిన అమెరికన్లు.. 'నో కింగ్స్' పేరిట అక్టోబర్ 18న మరోసారి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చారు. యాభై రాష్ట్రాల్లో దాదాపు 2500లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు చేపట్టనుండగా.. పలు ఐరోపా దేశాల్లోనూ వీరికి మద్దతుగా నిరసన కార్యక్రమాలు జరిగాయి.

## నో కింగ్స్..!

పాలనా సంస్కరణల నెపంతో ఎలాన్ మస్క్ నేతృత్వంలో డోజ్‌ను ఏర్పాటు చేసిన ట్రంప్.. వేలాది ఉద్యోగులను తొలగించారు. జన్మతః పౌరసత్వం, ట్రాన్స్‌జెండర్ల రక్షణ, అక్రమ వలసలు తదితర అంశాల్లో కీలక మార్పులు చేశారు. ఈ క్రమంలో వలసదారులపై అధికారుల సోదాలు వివాదాస్పదంగా మారింది. దీనిపై స్థానికంగా నిరసనలు చేస్తున్న వారిని అడ్డుకునేందుకు అనేక రాష్ట్రాల్లో జాతీయ బలగాలను ట్రంప్ యంత్రాంగం మోహరించడం ఆందోళనలకు మరింత ఆజ్యం పోసింది. మొత్తంగా ట్రంప్ విధానాలు నిరంకుశంగా ఉన్నాయని ఆరోపిస్తున్న అమెరికన్లు.. అధ్యక్షుడికి వ్యతిరేకంగా 'నో కింగ్స్' పేరుతో నిరసనలు మొదలు పెట్టారు. అమెరికాలో రాజులులేరని, అవినీతి క్రూరత్వానికి వ్యతిరేక పోరాటంలో వెనక్కి తగ్గేదిలేదంటూ ప్రత్యేక వెబ్‌సైట్‌లో నిరసనల నిర్వాహకులు పేర్కొన్నారు.

## లక్షలాదిమంది వీధుల్లో..

అధ్యక్షుడు ట్రంప్ ఈ జూన్‌లో మిలిటరీ పరేడ్‌కు హాజరైనవేళ దేశవ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగాయి. లక్షలాదిమంది వీధుల్లోకి వచ్చి ట్రంప్ అజెండాకు వ్యతిరేకంగా గళమెత్తారు. సెనెట్ నేత చక్ షుమెర్, మరో చట్టసభ సభ్యుడు బెర్నీ సాండెర్స్ కూడా ఆ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది. మూడు వారాలుగా అనేక సేవలు నిలిచిపోవడం, లక్షలమంది ఉద్యోగులపై షట్‌డౌన్ ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితులన్నీ అమెరికన్లలో మరింత ఆగ్రహానికి కారణమవుతున్నట్టు తెలుస్తోంది. దీంతో ట్రంప్‌నకు వ్యతిరేకంగా మరోసారి దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమయ్యారు.

## రాజును కాదు..

ఈ నిరసనలను వైట్‌హౌస్‌తో పాటు రిపబ్లికన్లు తోసిపుచ్చారు. ఈ ర్యాలీల్లో పాల్గొనేవారంతా అమెరికా రాజకీయాలకు దూరంగా ఉండే వారేనని.. ఇవి 'హేట్ అమెరికా' నిరసనలన్నారు. తాజా ఆందోళనలపై ఇటీవల ట్రంప్ ఓ కార్యక్రమంలో స్పందిస్తూ.. వాళ్లు చెబుతున్నట్టుగా తాను రాజును కాదన్నారు. మరోవైపు తాజా నిరసనల నేపథ్యంలో ఆయా రాష్ట్ర గవర్నర్లు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యగా జాతీయ బలగాలను రంగంలోకి దించారు.

# మీరు ఎగదోసిన నిప్పు

- మీ కొంపనే కాలుస్తోంది
- పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌పై అఫ్గాన్ మాజీ ఎంపీ ధ్వజం



కాల్పుల విరమణ సమయం ముగియడంతో.. పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు మళ్లీ భగ్గుమన్నాయి. అఫ్గాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడులకుపాల్పడింది. ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లు సహా పలువురు మృతి చెందారు. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై అఫ్గాన్ మాజీ ఎంపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ ఎగదోస్తున్న ఉగ్రవాదం అనే మంట.. ఆయన ఇంటినే (పాక్‌ను ఉద్దేశిస్తూ) కాల్చేస్తోందని వ్యాఖ్యానించారు. తాజా దాడులపై అఫ్గాన్ మాజీ ఎంపీ మరియం సోలైమాంఖిల్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాక్ పిరికి చర్య అంటూ దాడులను తీవ్రంగా ఖండించారు. భారత్, అఫ్గాన్లపై పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, దాని సైన్యం దశాబ్దాలుగా ఇదే హింసకు పాల్పడుతోందన్నారు. వాళు చేసే దాడుల్లో యువ క్రికెటర్లు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకరమన్నారు. ఈ క్రమంలోనే ఆమె పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఉగ్రవాదుల్ని పెంచి, వారిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. 'మీరు ఎగదోసిన మంటే.. మీ సొంత ఇంటిని కాల్చేస్తోందని గుర్తుపెట్టుకోండి' అని వ్యాఖ్యానించారు.

ఇక, అఫ్గానుకు భారత్ మద్దతును ఆమె ప్రశంసించారు. ఇటీవల అఫ్గాన్ విదేశాంగ మంత్రి అమీర్ ముత్తాఖీ ఇక్కడ పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌కు అఫ్గాన్ దగ్గరవ్వడాన్ని పాక్ సహించలేకపోతుందని విమర్శించారు. మా ఇరుదేశాల మధ్య శాంతిని చూడలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా భారత్-అఫ్గాన్ల మధ్య బలమైన సహకారం ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 10మంది మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు క్రికెటర్లున్నారు. ఈ నేపథ్యంలోనే వచ్చేనెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్టు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. 48 గంటల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే ఈ దాడులు జరగడం గమనార్హం.




# బోటు ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మృతి

ఆఫ్రికా దేశమైన మొజాంబిక్‌లో బెయిరా ఓడరేవు సమీపంలో బోటు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మృతిచెందగా.. మరో ఐదుగురు గల్లంతయ్యారు. 14మంది భారతీయ సిబ్బందితో సహా మరికొందరిని తీసుకెళ్తున్న బోట్ బోల్తా పడిన ఘటనలో ముగ్గురు భారతీయులు మరణించగా, ఐదుగురు గల్లంతైనట్టు భారత హైకమిషన్ శనివారం ధ్రువీకరించింది. మిగిలిన వారిని స్థానిక సిబ్బంది రక్షించినట్లు తెలిపింది. శుక్రవారం బెయిరా ఓడరేవు వద్ద సిబ్బంది బదిలీ ఆపరేషన్ల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్టు వెల్లడించింది. బోటు బోల్తా పడటానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని.. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు చెబుతున్నారు. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. క్షతగాత్రులు బెయిరాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు భారత హైకమిషన్ వెల్లడించింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను తమ అధికారులు సందర్శించారని తెలిపింది. మృతుల కుటుంబాలను సంప్రదించి.. వారికి కావాల్సిన సహాయాన్ని అందిస్తున్నట్టు పేర్కొంది. అయితే మృతుల పేర్లు, వివరాలు తెలియాల్సి ఉంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం స్థానిక అధికారులు, సముద్ర సంస్థలు, భారత దౌత్య కార్యాలయం సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి సంప్రదించాల్సిన అత్యవసర నంబర్లను కూడా హైకమిషన్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

# మా త్యాగాలు.. వాళ్ల బుర్రలకు ఎక్కలేదు!

**అఫ్గాన్‌తో ఘర్షణలవేళ పాక్ రక్షణమంత్రి వ్యాఖ్యలు**



అఫ్గానిస్థాన్-పాకిస్థాన్ మధ్య ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. రెండు దేశాల మధ్య శుక్రవారం సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అఫ్గాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. అలాగే తమ త్యాగాలను తాలిబన్ ప్రభుత్వం అర్థం చేసుకోలేదన్నారు. ఈ సందర్భంగా మరోసారి భారత్‌పైనా ఆరోపణలు చేశారు. "ఇకనుంచి నిరసన తెలియజేయడాలు, శాంతికోసం పిలుపునివ్వడాలు ఉండవు. కాబుల్లో మా ప్రతినిధుల బృందం పర్యటించదు. ఉగ్రవాదానికి మూలం ఎక్కడున్నా.. భారీ మూల్యం చెల్లించక తప్పదు. భారత్‌కు కాబుల్ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోంది. రెండూ కలిసి పాక్కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయి. తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ కూడా ఈకుట్రలో భాగమవుతుంది. ఇప్పుడు అఫ్గాన్‌ను పాలిస్తున్నవారు(తాలిబన్లు) ఒకప్పుడు మాపై ఆధారపడ్డారు. మా దేశంలో తలదాచుకున్నారు. అఫ్గాన్తో గతంలో మాదిరిగా సంబంధాలు కొనసాగించలేం" అని సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యలు చేశారు. "మా దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ ప్రజలువారి స్వదేశానికివెళ్లిపోవాలి. వారికి ఇప్పుడు వారి సొంత ప్రభుత్వముంది. మా వనరులు మా ప్రజల కోసం మాత్రమే. కొన్నేళ్లుగా మేం ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ.. కాబుల్‌నుంచి సానుకూల స్పందన రాలేదు" అని మంత్రి వాపోవడం గమనార్హం. తాజా దాడులతో 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది. ఇప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఏస్థాయికి చేరతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే.. అఫ్గాన్‌కు భారత్ సహకరిస్తోందంటూ పాక్ పదేపదే చేస్తోన్న ప్రేలాపనలకు భారత విదేశాంగ శాఖ గట్టి కౌంటర్ ఇచ్చింది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగు వారిని నిందించటం ఆ దేశానికున్న దరిద్రపు అలవాటని మండిపడింది.



## వారి అనుభవం మాకు అవసరం

భారత వన్డే చరిత్రలో కొత్త శకం మొదలైంది. నూతన సారథిగా శుభ్‌మన్ గిల్‌. మొదటి సిరీస్‌కు సిద్ధమయ్యాడు. ఇద్దరు సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో కూడిన జట్టును నడిపించనున్నాడు. ఆదివారం పెర్త్ వేదికగా తొలి వన్డే మ్యాచ్ జరగనుంది.ఈ క్రమంలో టీమ్ ఇండియా కెప్టెన్ గిల్ శనివారం ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. బయట వినిపించే మాటలు వేరు.. ఇక్కడ పరిస్థితులు భిన్నమైనవని తెలిపాడు. ఇంతకుముందు ఎలా నడిచేదో ఇప్పుడూ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశాడు. ఇది భారత జట్టు పరివర్తన దశగా పేర్కొన్నాడు. దిగ్గజాలు రోహిత్, విరాట్‌కు ఉన్నంత అనుభవం మాకెవరికీ లేదు. వారి అనుభవాల నుంచి మేం నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. పిచ్ ఎలా ఉందనేది మాట్లాడి తెలుసుకుంటాం. క్లిష్ట పరిస్థితుల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో అడుగుతా. నా స్థానంలో ఉంటే వారు ఎలా ఆలోచిస్తారో గమనిస్తూనే ఉంటా. ప్రతి ఒక్కరి ఆలోచనలను నేను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తా. అలాగే మ్యాచ్ విషయంలో పరిస్థితులకు అనుగుణంగా నేనే అంతిమ నిర్ణయం తీసుకుంటా. బయట అనుకొనే మాటలేవీ మా దగ్గర ఉండవు. విరాట్, రోహిత్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఏ అనుమానం ఉన్నాసరే నిర్భయంగా అడిగేస్తా. వారి నుంచి సలహాలు తీసుకుంటా. నాకు చెప్పేందుకూ వారు చికాకు పడరు. ఆ అనుభవమే నాకు, జట్టుకు ఎంతో విలువైంది. వారి ఆటను చూస్తూ పెరిగిన నాకు నాయకత్వం వహించే అవకాశం రావడం అద్భుతంగా అనిపిస్తోంది. ఇప్పటికీ ఆటపట్ల వారికి ఉన్న అభిరుచి నాకు స్ఫూర్తి. ఇలాంటి దిగ్గజ క్రికెటర్లను నడిపించనుండటం గొప్ప గౌరవం. కష్టాల్లో ఉన్నప్పుడు ఎలాంటి బిడియం లేకుండా వారి సలహాలు తీసుకుంటా. కెప్టెన్సీ ఉండటం వల్లే మరింత మెరుగ్గా బ్యాటింగ్ చేయగలనని అనిపిస్తోందని గిల్ తెలిపాడు. వన్డే కెప్టెన్‌గా నాపై పెద్ద బాధ్యతలే ఉన్నాయి. ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వారసత్వాన్ని కొనసాగించాలి. చాలా అనుభవాలను, పాఠాలను నేర్చుకోవాలి. జట్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై ఇప్పటికే రోహిత్, విరాట్‌తో చర్చించా. వారు భారత క్రికెట్లో అద్భుతమైన కల్చర్‌ను తీసుకొచ్చారు. తప్పకుండా వారి అనుభవాలు ఉపయోగపడతాయని గిల్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

# అభిమానులకు కన్నుల పండుగ

- సుదీర్ఘ విరామం తరువాత బ్యాట్ పట్టనున్న విరాట్, కోహ్లి
- నేడు ఆస్ట్రేలియాతో తొలి వన్డే



సుదీర్ఘ విరామం తరువాత మైదానంలో దిగనున్న టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి బ్యాట్‌తో చెలరేగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఈ నెల 19 నుంచి పెర్త్‌లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ మొదలు కానుంది. ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్కు వీడ్కోలు పలికిన రోహిత్, విరాట్ ఆసీస్‌తో వన్డే మ్యాచ్‌లో ఆడనున్నారు. వీరిద్దరూ చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్‌– టీమ్ ఇండియాకు మధ్య జరిగిన ఫైనల్ పోరులో కనిపించారు. అప్పటినుంచి వారు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నారు. తిరిగి దాదాపు 7 నెలల విరామం తర్వాత బ్యాట్ పట్టనున్నారు. ఈ నేపథ్యంలో వీరి పునరాగమనం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### కోహ్లికి అద్భుతమైన అవకాశం

ఆసీస్ గడ్డపై విరాట్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకు అక్కడ 29 వన్డేలు ఆడిన అతడు 51.03 సగటుతో 1,327 పరుగులు చేశాడు. ఇందులో అయిదు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతడు మరో 54 పరుగులు చేస్తే.. అద్భుతమైన రికార్డును సొంతం చేసుకొనే అవకాశం ఉంది. కోహ్లి ప్రస్తుతం వన్డేల్లో 14,181 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. అతడి ముందు కుమార్ సంగక్కర (14,234), సచిన్ టెండూల్కర్ (18,426) మాత్రమే ఉన్నారు. ఈ ఆసీస్ టూర్‌లో అతడు.. శ్రీలంక మాజీ ఆటగాడు సంగక్కరను అధిగమించే అవకాశముంది.

అదే విధంగా మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లి సెంచరీ సాధిస్తే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఏదైనా ఒక ఫార్మాట్‌లో అత్యధిక శతకాలు చేసిన బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటికే ఈ రికార్డ్‌ను సమం చేసిన కోహ్లి.. అధిగమించేందుకు ఒక్క సెంచరీ దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను టెస్ట్‌ల్లో 51 సెంచరీలతో టాప్‌లో ఉండగా విరాట్ కోహ్లి.. 51 వన్డే సెంచరీలతో ఈ రికార్డ్‌ను సమం చేశాడు. కోహ్లి మరో సెంచరీ చేస్తే రికార్డు సృష్టిస్తాడు.

అయితే మూడు ఫార్మాట్లలో మాత్రం 100 సెంచరీలతో సచిన్ టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఆ తర్వాత 82 సెంచరీలతో కోహ్లీ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆసీస్‌తో జరిగే వన్డే సిరీస్‌లో కోహ్లి మరో సెంచరీ చేస్తే..ఆస్ట్రేలియా గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన విదేశీ బ్యాటర్‌గా విరాట్ నిలుస్తాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఆ దేశంతో 5 శతకాలతో శ్రీలంక మాజీ క్రికెటర్ కుమార సంగక్కర, హిట్ మ్యాన్ రోహిత్ శర్మతో కోహ్లి ప్రస్తుతం సమంగా ఉన్నాడు. మరో సెంచరీ చేస్తే వారిని కోహ్లి అధిగమిస్తాడు.

### రోహిత్‌కు 500 మైలురాయి..

ఆస్ట్రేలియాలో ఇప్పటివరకు 30 వన్డేలు ఆడిన రోహిత్ 53.12 సగటుతో 1,328 పరుగులు చేశాడు. ఇందులో అయిదు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 171 నాటౌట్ అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. అలాగే ఇప్పటివరకు 499 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రోహిత్ ఆసీస్‌తో జరగబోయే పోరుతో 500వ మైలురాయిని అందుకోనున్నాడు. అతడి కంటే ముందు కేవలం నలుగురు భారత క్రికెటర్లు మాత్రమే ఉన్నారు. సచిన్ తెందూల్కర్ (664), విరాట్ కోహ్లి (550), ఎంఎస్ ధోని (538), రాహుల్ ద్రవిడ్ (509) రోహిత్ కంటే ముందు ఆ రికార్డ్ సొంతం చేసుకున్నారు.

అలాగే రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లో 344 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు షాహిద్ అఫ్రిది (351) మాత్రమే ఉన్నాడు. ఈ సిరీస్‌లో రోహిత్ మరో 8సిక్సులు కొడితే.. ఆ రికార్డును అధిగమించే అవకాశముంది. రోహిత్ మరో సెంచరీ బాదితే.. అతడికది 50వ అంతర్జాతీయ శతకం అవుతుంది. భారత క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన తొమ్మిదో ఆటగాడిగా అతడు నిలిచే అవకాశముంది.

రోహిత్, కోహ్లి ద్వయం పునరాగమనంలో ఘనమైన రికార్డులు సాధించే అవకాశముంది. దీనికోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# పాక్ దాడులు క్రూరం.. అమానుషం

**- రషీద్‌ఖాన్ సహా అఫ్గాన్ క్రికెటర్ల ఆగ్రహం - ముక్కోణపు సిరీస్‌నుండి వైదొలగిన అఫ్గాన్**

పాకిస్థాన్ సైనికులు జరిపిన వైమానిక దాడుల్లో అఫ్గనిస్థాన్‌కు చెందిన ముగ్గురు యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో అఫ్ఘనిస్థాన్ క్రికెట్ ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనపై అఫ్గన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పాకిస్తాన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాక్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ దాడుల్లో అమాయక పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషమని, పాకిస్థాన్ చట్టవిరుద్ధమైన చర్యలతో మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిందంటూ ఫైర్ అయ్యాడు. ఈ మానవ హక్కుల ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని రషీద్ ఖాన్ డిమాండ్ చేశాడు.

ఈ దాడులను అఫ్గాన్‌కు పలువురు క్రికెటర్లు తీవ్రంగా ఖండించారు. పేస్ బౌలర్ ఫజల్‌హక్ ఫరూఖీ మాట్లాడుతూ అమాయకులపై దాడి చేసి ప్రాణాలు తీయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశాడు. మా దేశవాళీ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోయారు. ఇది క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

సీనియర్ ఆటగాడు మహ్మద్ నబీ స్పందిస్తూ ఇది కేవలం పక్టికా ప్రావిన్సుకు మాత్రమే విషాదకరం కాదు.. యావత్తు అఫ్గాన్‌కు వర్తిస్తుందన్నాడు. క్రికెట్ ఫ్యామిలీకి తీరనిలోటు. దేశం మొత్తానికి నష్టం అన్నాడు. ఈ దాడిపై అఫ్గాన్ క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పక్టికా ప్రావిన్స్‌లోని అర్గున్ జిల్లాలో ఈ ఘటన జరిగినట్లు వార్తల్లో చూశాం. మా దేశానికి శత్రువు అయిన పాక్ వైమానిక దాడిలో క్రికెటర్లు మృతి చెందారని వినడం బాధాకరం. వీటన్నింటినీ ఆ దేవుడు చూస్తుంటాడు. తప్పకుండా శత్రువుకు శిక్ష విధిస్తాడన్నాడు.



అఫ్గానిస్థాన్ మాజీ క్రికెటర్ కరీం సాదిక్ దీన్నో పిరికి చర్యగా అతడు అభివర్ణించాడు. పాక్ దాడిలో అఫ్గానిస్థాన్ యువ క్రికెటర్లు ముగ్గురు మృతి చెందడంతో, తాము కూడా భారత క్రికెటర్లలానే ఇకపై పాకిస్తాన్ కరచాలనం చేయబోమని స్పష్టం చేశాడు. 'మేం పఠానం.

మమ్మల్ని ఏ దాడులూ భయపెట్టలేవు. పాక్ దాడిలో పలువురు సామాన్యులు, మా క్రికెటర్లు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మా దేశంలో చాలా మంది పేదవారున్నారు. కేవలం ఒక్కపూట తినగల స్తోమత మాత్రమే వారికి ఉంది. అలాంటి అమాయకులపై పాకిస్తాన్‌పిరికిదాడికి పాల్ప డింది. ఈ దాడులు మా క్రికెట్‌ను ఆపలేవన్నాడు.

### ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలగిన అఫ్గాన్

పాకిస్థాన్ వైమానిక దాడుల నేపథ్యంలో ఆఫ్ఘ నిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. వచ్చే నెలలో పాకిస్తాన్,శ్రీలంకతో కలిసి జరగాల్సిన ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగా ల్సిన ఈ ట్రై-సిరీస్ అనిశ్చితిలో పడింది. ఈ దాడిని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన పిరికిపంద చర్య అంటూ ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్‌బోర్డు తీవ్రంగా ఖండించింది. అమా యకప్రజల ప్రాణాలు కోల్పోవడానికి కారణమైనం దుకు, ట్రై సిరీస్ నుంచి వైదొలగాలని ఆఫ్గన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తాను పూర్తిగా స్వాగతిస్తు న్నట్లు కెప్టెన్ రషీద్ ఖాన్ సమర్థించారు.

అఫ్గాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పందించింది. 'ముక్కోణపు సిరీస్ ఆగదు. శ్రీలంక, పాకిస్థాన్‌తో తలపడబోయే మూడో దేశ జట్టును త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొంది. అయితే పాకిస్తాన్, అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్న నేపథ్యంలో ఈ వారం ప్రారంభంలోనే పీసీబీ ఛైర్మన్ నఖ్వీ.. ఐసీసీకి మెయిల్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ అఫ్గనిస్థాన్ ఈ సిరీస్ నుంచి వైదొలగితే ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని అతడు ఐసీసీని కోరినట్లు సమాచారం.

చైతన్య రథం
# సినిమా
ఆదివారం 19 అక్టోబర్ 2025


## కొత్త ప్రాజెక్టు ఓకే చేసిన వరుణ్



వరుణ్ తేజ్ వరుస పరాజయాలు ఆయన కెరీర్‌పై ప్రభావం చూపాయి. కొన్ని సినిమాలు వాయిదా పడగా ఆయన ప్రస్తుతం “కొరియన్ కనకరాజు” చిత్రంపై దృష్టి పెట్టాడు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అధిక శాతం షూటింగ్ పూర్తయింది. ఈ చిత్ర షూటింగ్ నవంబర్ చివరినాటికి ముగించనున్నారు. తాజాగా వరుణ్ తేజ్, విక్రమ్ సిరికొండ దర్శకత్వంలో రూపొందనున్న ఓ లవ్‌స్టోరీకి ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ గతేడాదే ఫైనల్ అయినప్పటికీ, అనేక కారణాల వల్ల ఆలస్యమైంది. ఇప్పుడు వరుణ్ డిసెంబర్‌నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు డేట్స్ కేటాయించగా, వచ్చే ఏడాది అమెరికాలో కీలక షెడ్యూల్ జరగనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్ట్ ఆయనకు తిరిగి మంచి బూస్ట్ ఇవ్వగలదని సినీవర్గాలు అంచనా వేస్తున్నాయి.

## యాక్షన్ మెమరీస్.. 119 కుట్లు



తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం ఉండదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ ‘పందెంకోడి’ అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. ‘మదగజరాజ’తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం ‘మకుటం’లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.

## సౌదీలో ఖాన్‌త్రయం ఫన్



సౌదీ అరేబియాలో నిర్వహించిన ఓ ఈవెంట్‌లో బాలీవుడ్ ఖాన్ త్రయం సందడి చేసింది. ఆ వేదికపై తమ అనుబంధం ఎలాంటిదో షారుక్, ఆమిర్, సల్మాన్ మరోసారి చాటిచెప్పారు. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడంపై సల్మాన్ మాట్లాడుతూ.. “నాది, ఆమిర్‌ది సినీ నేపథ్య కుటుంబం. కానీ, షారుక్ ఢిల్లీనుంచి వచ్చాడు. ప్రతిభతోనే చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టాడు” అని కొనియాడారు. దీనిపై షారుక్ స్పందిస్తూ.. తాను సల్మాన్, ఆమిర్ కుటుంబ సభ్యుడినని, అందుకే తనకూ ఫిల్మ్ బ్యాగ్రౌండ్ ఉన్నట్టేనని అన్నారు. ఆ ఇద్దరూ తనకు స్ఫూర్తి అని తెలిపారు. ఈ సమాధానానికి ఫిదా అయిన ఆమిర్.. అందుకే షారుక్ స్టార్ అని ప్రశంసించారు. సంబంధిత వీడియో నెట్టింట వైరల్గా మారింది.

## క్రిస్మస్ బరిలో శంబాల




టాలీవుడ్‌లో సెలవుల సీజన్‌లో సినిమాలు రిలీజ్‌చేసి బాక్సాఫీస్ దగ్గర తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పలువురు హీరోలు ప్రయత్నిస్తుంటారు. ఇక ఈ క్రమంలో 2025 క్రిస్మస్ బరిలో కూడా పలు తెలుగు సినిమాలు రిలీజ్ డేట్‌ను లాక్ చేసుకుంటున్నాయి. ఇప్పటికే క్రిస్మస్ బరిలో అడివి శేష్ నటిస్తున్న ‘డకాయిట్’ చిత్రం రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. ఈ సినిమాతోపాటు రోషన్ మేక నటిస్తున్న ‘ఛాంపియన్’, విశ్వక్ సేన్ ‘ఫంకీ’ చిత్రాలు క్రిస్మస్ రిలీజ్‌కు రెడీ అయ్యాయి. అయితే, ఇప్పుడు ఈ బరిలో మరో ఇంట్రెస్టింగ్ సినిమా కూడా వచ్చి చేరింది. ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న మిస్టిక్ థ్రిల్లర్ చిత్రం ‘శంబాల’. ఇప్పటికే షూటింగ్ ముగించుకుని రిలీజ్‌కు రెడీ అయింది. అయితే, ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఈ సినిమాలో అర్చన అయ్యర్, శ్వాసిక విజయ్, మధునందన్, రవివర్మ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యుగంధర్ ముని ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు.



## బేబమ్మ కల తీరేదెప్పుడో!

ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన కృతిశెట్టి.. తక్కువ సమయంలో తనకంటూ మంచి ఫాలోయింగ్ క్రియేట్ చేసుకుంది. ఈ బ్యూటీ వరుస సినిమాలు చేస్తూ బిజీగా మారింది. అయితే, గతకొద్ది చిత్రాలు సరిగా ఆడకపోవడంతో కృతి శెట్టి కాస్త వెనుకబడింది. ఇక ఇప్పుడు ఈ బ్యూటీ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. అయితే, ఈ క్రమంలో బాలీవుడ్ నటుడు గోవింద తనయుడు యశ్వర్ధన్ అహుజ హీరోగా నటిస్తున్న సినిమాలో కృతిశెట్టి హీరోయిన్‌గా బాలీవుడ్‌లో లాంచ్ కావాల్సింది. కానీ, ఇప్పుడు ఈ సినిమానుంచి కృతి తప్పుకున్నట్టు తెలుస్తోంది. దీనికి గల కారణాలు తెలియాల్సి ఉంది. దీంతో కృతిశెట్టి బాలీవుడ్ కల కలగానే ఉండిపోయిందని ఆమె ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మరి బేబమ్మకు బాలీవుడ్ ఎంట్రీ ఎప్పుడు వస్తుందో చూడాలి.

## ఓటీటీకి వచ్చేసిన ఓజీ



‘ఓజీ’ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈనెల 23నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ‘పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు’ అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీరగా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి.

**‘ఓజీ’ కథేంటంటే?:**

ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన యోధుడు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రిలాంటి రాజుకి దూరమవుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాష్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యంలాంటి పోర్టుని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపోతుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ.



## ఓటీటీలో కురుక్షేత్ర-2

మహాభారతం ఆధారంగా ఉజాన్ గంగూలీ రూపొందించిన యానిమేటెడ్ వెబ్ సిరీస్ ‘కురుక్షేత్ర. ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఇటీవల విడుదలైన పార్ట్ 1కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన దక్కింది. పార్ట్ 2 అదే ఓటీటీలో ఈనెల 24 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఓటీటీ సంస్థ ట్రైలర్ విడుదల చేసింది.